Reg. No. 1118.

విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 28-9-43 No. 151

క్యూబనులో రష్యావిజయాలు

శత్రురక్షణల విధ్వంసము

లండను, సెప్టెంబరు 27:—

క్యూబాన్ ప్రాంతమునందలి కెమురూక్ పట్టణమును జర్మను సేనలు ఆదివారము ఉదయం ఖాళీచేసెనని జర్మనువార్తాసంఘము ప్రకటించెను

అటుల ఖాళీచేయుటకు ముందు, సైనికోపయోగములగు నిర్మాణములన్నియు గూడ ధ్వంసమొనర్ప బడెనని గూడ జర్మనులు వెల్లడించిరి.

కూబాన్‌లో కెమురూక్ పట్టణమును రేవును, డినీపరునదీ ప్రాంతమందలి నిజ్నిడినీ ప్రోపాట్రోవ్స్కు పట్టణమును రష్యను సేనలు ఆక్రమించుకొనినవని సోవియటు అధికారులు ప్రకటించిరి.

క్రెమియావైపు జర్మను రహదారికి ప్రమాదము

డినీపరు ప్రాంతమున గల జపోరోజ్‌నకును ఆజోవ్ సముద్రమునకును మధ్య, రష్యనుల బలములు తీవ్రముగ విజృంభించి, దక్షిణ రష్యానుండి క్రైమియాకు గల జర్మను రహదారులను ఆక్రమించుటకు ప్రయత్నించుచున్నారని జర్మను రేడియో ప్రకటించెను.

కీవ్ నగరమునకు ఈశాన్యముగ నూరు మైళ్ల దూరమున నీపరునది తూర్పుతీరమున రష్యనులు నేడు మరియొక ప్రదేశమును స్వాధీనపరచుకొని, బలమగు స్థావరమును నిర్మించుకొనిరి. రష్యనులు నేడు పోల్టావా ప్రాంతమున కోజెల్‌చెజా అను పట్టణమును కివుదిళగా, మెర్నోడెస్కు పట్టణమును ఇంకను చాల గ్రామములను రష్యనుల స్వాధీనమైన గోమెల్ ప్రాంతమునకు 10–18 మైళ్ల వేగముతోను, మొగిలేవ్‌దిళగా 6–10 మైళ్ల వేగముతోను విచ్చెడుక్కు రంగమున 3–10 మైళ్ల చొప్పునను పురోగమించుచున్నవి.

డినీపరు రక్షణప్రాకారము కూలిపోతున్నది

డినీపరునది పొడుగునను జర్మనులు నిర్మించుకొనియున్న రక్షణప్రాకారము శిథిలమై త్వరితముగ కూలిపోతున్నది. ఈ ప్రాకారమునం దనేకప్రదేశములలో వందలకొలది మైళ్లు పొడుగున, రష్యను హస్తగతమగుట కెక్కువరోజులు పట్టదు. జర్మనులు ప్రస్తుతము డినీపరుతూర్పుతీరమున అపారమగు ఆయుధసామగ్రిని చేర్చుచున్నారు. కాని దానినంతను వారు రష్యనుల కప్పగించక తప్పదు. చాల ప్రదేశములలో జర్మనులు తమ అధికారుల నాయకత్వముక్రింద వచ్చిన్దర వ్యనులకు లొంగిపోవుచున్నారు.

కీవ్—క్రెంచెంగుల మధ్య ప్రాంతమున, కేంద్రీకరింపబడియున్న జర్మను సేనలకును, సోవియటుసేనలకును భీకరమగు పోరాటము జరుగుచున్నది. వందలకొలది రష్యను విమానములు, వేలకొలదిటన్నుల అగ్నిగోళములు దెచ్చి జర్మనుకేంద్రములపై వర్షించి భస్మీపటలమొనర్చుచున్నది. డినీపరు పొడుగునను, అనేకచోట్ల ఒకేసారిగ రష్యనులు నదిని దాటి పడమటితీరమునకు చేరుటకు ప్రయత్నించుచున్నారు.

డినీపరునదీప్రాంతమున వర్షములు

స్మాలెన్‌స్కునకు దక్షిణముగా, డినీపరునది పొడుగునను, అమిలమగు వర్షములపుడే ప్రారంభమైనవి.

కార్సికాయుద్ధం

ఆఖరుఘట్టం

లండను, సెప్టెంబరు 27:—

కార్సికాలో ఫ్రెంచిసేనదిగిన 15 రోజులకు అక్కడియుద్ధం ఆఖరుఘట్టానికి వచ్చింది. ఫ్రెంచిసేనలు బాస్టియాకు ఒకటి రెండు మైళ్లదూరాన ఉన్నవి. బాస్టియాపట్నం మిత్రవశమైందని ఆల్జీర్స్‌రేడియో చెప్పిందిగాని ఫ్రెంచిప్రకటన జర్మనులు దక్షిణానికి పైరుతినవున్న ఒకపట్నానికి తగ్గారని మాత్రమే తెలుపుతోంది. జర్మనులు తప్పించుకుపోవటానికి ఇది ఒక్కటే లేదు. ఫ్రెంచిసేన కాప్‌కార్సు ద్వీపకల్పాన్ని పట్టుకుంది. బాస్టియాకు ఇది ఆరుమైళ్లు ఉంది. ఈ ఆరుమైళ్లు పోవటం చాలాకష్టం. బెగ్రాంకనుకుకు దక్షిణానజలెట్టా, బెల్మేటా వాలెకల్లీలు ఫ్రెంచిసేనల చేతుల్లో ఉన్నవి మరికొన్ని ఫ్రెంచిసేనలు కార్సికాలో దిగినవి. సముద్రముపై విమానాలు నౌకలుగూడా జర్మనులు తప్పించుకుపోకుండా చాలా జాగ్రతగా కాస్తున్నయ్.

జర్మనులకు నష్టం

బ్రిటిషు నౌకాశాఖప్రకటన:— కార్సికా దాటి పోతూండే జర్మను సేనలకు చాలనష్టం కలిగించాం. 10 నౌకలు ముంచాం ఒక పెద్ద నూసెనావ ఇసుకపట్టింది. బాస్టియాకు పశ్చిమాన నిన్న పోరు జరిగింది. చిసోనక్కియా విమానాశ్రయాన్నుంచి జర్మనులను తరిమికొట్టాం. అని ఫ్రెంచిప్రకటన ఒకటి తెలుపుతోంది.

యుగోస్లేవియాలో పోరాటం

ఇటాలియన్లు పార్టిజన్లతో చేరారు

స్టాక్‌హోం, సెప్టెంబరు 27:—

యుగోస్లేవియాలో 50, 60 వేల ఇటాలియనులు జర్మనులతో పోరాడటానికి పార్టిజన్లలో చేరారని స్వెంస్కా డాగ్ బ్లాడెట్ బెర్న్ విలేఖరి వ్రాస్తున్నాడు. పార్టిజన్లకు ఇటాలియన్ ఆయుధాలు, టాంకులు లభించినయి.

యుగోస్లేవ్ రేడియో ఇల్లా చెబుతోంది:— స్లొవేనియా ప్రాంతాన, సింజ్ ప్రాంతాన పార్టిజన్లు జర్మనులపై వత్తిడి తెచ్చారు. సింజ్ పట్టంపై తమసేనలను కేంద్రీకరించారు. మోప్రాల్‌నుంచి ఒకజర్మనుసేన రావటంతోనే సెటినానది ఒడ్డున నున్న పార్టిజన్లు విడిపోయ్యారు.

నైరృతి పసిఫిక్ యుద్ధం

సెప్టెంబరు 27:—

నైరృతి పసిఫిక్ మిత్రకార్యాలయ ప్రకటన:—

ఫిన్‌స్చ్‌ఫెన్‌కు మధ్యమార్గంలో వున్న హోనిక్చ్‌రేవుకు లేనుంచి ఉత్తరంగా పోతున్న సేనలు పట్టుకొన్నవి. ఆస్ట్రేలియన్ సేనల పురోగమనం కొంత మందగించింది

ఆస్ట్రేలియన్ సేనలు, వడిగా ప్రవహించు బూమీనదిని దాటిరి. శత్రు ఫిరంగులను ధైర్యముతో ఎదుర్కొనుచున్నారు. జనరల్ మెకార్థరు ప్రతినిధి మాట్లాడుచూ జపానీయులను మంచి అపకాశం చూచి కొట్టడానికి తమ పురోగమన వేగాన్ని తగ్గించామని చెప్పాడు.

లేనుంచి బయలుదేరిన సేనలు కత్తెర వ్యూహముగా పోతూన్నవి. ఇవి ఫిన్‌స్చ్‌ఫెన్‌కు 30 మైళ్ల దూరాన వున్నవి. జపానీయులున్న స్థానానికి ఆస్ట్రేలియనులు 3/4 మైలు దూరాన మాత్రమే ఉన్నారు. ఫిన్‌స్చ్‌ఫెన్ ప్రాంతాన దిగిన సేనలు పశ్చిమంగా పోయి సాటిల్‌బర్గు చేరినవి. ఇది 8,000 అడుగున ఎత్తున నున్నది. ఇక్కడ ఆరోగ్యాశ్రమము, లూథరన్ మిషను ఉన్నవి. ఈ సేనలు ముందుగ పోతున్నవి. జపానుసేనలప్రతిఘటన హెచ్చుగానున్నది. అందువల్ల మన పురోగమనవేగం తగ్గిందిగాని ఆగలేదు.

యుద్ధం బాగా సాగుతోంది

మెల్బోర్న్, సెప్టెంబరు 27:—

నైరృతి పసిఫిక్‌లోని భూసేనల నాయకుడు జనరల్ సర్ థామస్ గార్ రిల్లా చెప్పారు:—

ఫిన్‌స్చ్‌ఫెన్ సంరంభం బాగా జరుగుతోంది. శత్రువు వెనుకంజవేశాడు. అయినా సుడాంగ్, వెవాక్, హాలండియాలవద్ద బలంగానే వున్నాడు. జపానువాళ్లకు వాళ్ల బలంలో సంశయం బయలుదేరింది.

మెకార్థర్ భవితవ్యం

న్యూయార్కు, సెప్టెంబరు 27:—

న్యూయార్కు డెయిలీన్యూస్ "ఈ సేనాన్ని వ్యర్థంచెయ్యకండి" అనేశీర్షికను మెకార్థర్‌ను గురించి వ్రాసింది. మెంటుబాటన్ నియామకాన్నిగూర్చి జనరల్ మెకార్థర్ సెప్టెంబరు 21 తేదీన మాట్లాడుతూ విజయం వచ్చినంతకాలం ఎవరు నాయకత్వం వహించినా లెక్కలేదన్నారు. మెకార్థర్ సేనాని గావించిన ప్రకటన అనాలోచితం కావచ్చు. అతన్ని నిర్లక్ష్యంచెయ్యక అతని మేధస్సును వృథాగానీయకుండ చూడాలి. వ్యక్తులసందర్భం అతని విషయంలో అడ్డులే దన్నంత విలువైన సేనాని అతడు. కొంతమంది జనరల్ మెకార్థర్ ప్రెసిడెంటుపదవికి నిలబడతారని కొంద రనుకుంటున్నారు. యుద్ధం జరుగుతూ ఇంది. అతడు ఉన్నతసేనాని పదవిలో ఉండగా ప్రెసిడెంటు నామినేషనును అత డంగీకరిస్తాడనుకోము.

దక్షిణాఫ్రికాకోస్తావద్ద జలాంతర్గామి మునుపు

కేపుటౌన్, సెప్టెంబరు 27:—

దక్షిణాఫ్రికా కోస్తా ఆవలగా ఇండియా మహాసముద్రములో ఆర్. ఏ. యస్ విమానాలు దక్షిణాఫ్రికా విమానాలు కలసి ఒక జలాంతర్గామిని ముంచినట్లు అధికారరీత్యా యీవాళ ప్రకటింపబడెను.

ఇండియాకు విదేశాలనుండి ధాన్యం

దిగుమతిచేయు ఇండియాప్రభుత్వపు ఉద్దేశం

ఆహారసమస్యా పరిష్కారము: బొంబయి వర్తకులసభలో శ్రీవత్సవాగారి ప్రసంగం

బొంబయి, సెప్టెంబరు 27:—

ఇండియాప్రభుత్వపు ఆహారశాఖ సభ్యుడు సర్ జ్వాలాప్రసాద శ్రీవత్సవగారు నేటిదినం భారతవర్తకసంఘం కార్యవర్గసభ్యులను కలసుకొని ఆహారసమస్యగూర్చి దీర్ఘమగు చర్చ జరిపిరి.

సాధ్యమైనంత త్వరలో విదేశములనుండి విశేషముగా ఆహారపదార్థములను తెప్పించుటకు ప్రభుత్వంవారు తీవ్రప్రయత్నములు గావించుచున్నారు. కేంద్రప్రభుత్వంవారు ఆహారధాన్యములను నిలువచేయవలెనని దీర్ఘవాయిదా ప్లానింగు కమిటీ గావించిన సూచనను సాధ్యమైనంతవరకు అమలుచేయుటయే ప్రభుత్వమువారి ఉద్దేశ్యము. రాష్ట్రములు తమధాన్యమునంతటిని సమీకరించుకొననిచో లోటురాష్ట్రములకు కేంద్రప్రభుత్వము చేయు సహాయమువల్ల ప్రయోజనము స్వల్పముగా నుండును. నేడు భారతదేశ మెదుర్కొనవలసిన సమస్య నిజమైన కొరతకు సంబంధించినది గాదు. రాష్ట్రములు తమ మూవత్తువస్తు సంపదను సమీకరించుకొనుటకు సంబంధించి యున్నది అని ఈ సమావేశంలో సర్ జ్వాలా ప్రసాదు శ్రీవాస్తవాగారు చెప్పిరి.

ఆహారసప్లయిశాఖ డైరెక్టరు సేనుగారును, రీజినల్ ఫుడ్‌కంట్రోలరు రాస్‌గారును, బొంబాయిగవర్నరు సలహాదారుడు సైటుగారును సభ నలంకరించియుండిరి.

వర్తక మండలి అధ్యక్షుని సూచనలు

వర్తకమండలి అధ్యక్షుడగు సేట్ హరిదాసు మాధవదాసుగారు జ్వాలాప్రసాదుగారిని ఆహ్వానించుచు దేశములో యెంత కొరత యేర్పడెనో తెలిసికొన గోరెను. మిగులు రాష్ట్రములు స్వేచ్ఛా వాణిజ్య పద్ధతి నవలంబించుటకు ఇండియా ప్రభుత్వ మంగీకరించి యుండగూడదనియు, ఇందువల్ల వారు లోటురాష్ట్రములకు ఆహారము నిరాకరించుట, లేక విపరీతధరలు పుచ్చుకొనుట సంభవించెనని ఆయన చెప్పెను. ఫుడ్ డిపార్టుమెంటులో చాలాశాఖలు విదేశీయుల చేతులలో నుండుట శోచనీయమనియు, విదేశీయప్రవీణులను దిగుమతి చేసికొనగూడ దనియు, భారతీయుల సలహాపై నాధారపడవలె ననియు ఆయన ప్రభుత్వమువారిని కోరెను.

సర్ జ్వాలా ప్రసాదుగారు

సర్ జ్వాలాప్రసాదుగారు రిట్లు చెప్పిరి:— నికరపుశోటు యెంత అను ప్రశ్నకు సమాధానము చెప్పుటవల్ల సమస్యయొక్క నిజస్వరూప స్వభావములుగాని, పరిష్కార మార్గములుగాని తెలియజాలవు. బెంగాలులో స్థితికతులు చాలా దుర్భరముగా నున్నవి. బెంగాలు జనాభా 6 కోట్లు. 1942–43 సం॥లో బెంగాలులో 70 లక్షల టన్నుల బియ్యము పండెను. గత సంవత్సర ధాన్యము 17 లక్షల టన్నులు మిగిలెను 8 లక్షల 50 టన్నుల బియ్యమును దిగుమతి చేసికొనుచో సరిపోవునని మొదట తయారు చేయబడిన ప్రాతిపదికప్లానులో నంగీకరింపబడెను. ఇది బెంగాలు ఉత్పత్తిలో 100–కి 5 కంతులు. బెంగాలుకు అవసరమైనది ఈ కొద్దిసహాయము మాత్రమే యైనచో స్థితికతులితే దుర్భరముగా నుండెడివి కావు. ఇందువల్ల బెంగాలులో పండు ధాన్యములో చాలాభాగము వినియోగమునకుగాను లభించుట లేదని తలపవచ్చును గదా! రాష్ట్రములు తమ ధాన్యమునంతటిని సమీకరించుకొననిచో కేంద్రప్రభుత్వము లోటురాష్ట్రములకు చేయు సహాయమువల్ల ప్రయోజనము స్వల్పముగా నుండునని యిందువల్ల స్పష్టమగాలదు. మార్చబడిన ప్రాతిపదిక ప్లానునుసరించి రాష్ట్రములు, సంస్థానములు కలిసి ప్రకటించిన లోటు 20 లక్షల 80 వేల టన్నులు మాత్రమే. ఇదివరకు కంటె యిప్పుడు ధాన్యము సేకరించుపని యెందుకు యెక్కువకష్టమైనది అను ప్రశ్న ఉదయించుచున్నది.

రాజ్యాంగమునకు సంబంధించినదా?

ఈసమస్య రాజ్యాంగవిధానమునకు సంబంధించిన దనియు, ఆహారశాఖాపరిపాలనమును ఇండియాప్రభుత్వమువారు స్వయముగా నిర్వహించుచో సమస్య చాలవరకు పరిష్కారమగుననియు సేట్ హరిదాసుగారు చెప్పిరి.

(2 పేజి చూడుడు)

ఇంగ్లండులో ప్రచారంసలుప ప్రత్యేకసంఘస్థాపన

లండను, సెప్టెంబరు 27:—

ఇండియా సహాయక సంఘం అనే పేరుతో లండనులో ఒక సంఘమును యేర్పరిచారు. పార్లమెంటు సభ్యుడు క్లెమెంటు డేవిసుగారు దీనికి అధ్యక్షుడు. లండనులోని బ్రిటిషువారిలో రాజకీయాలలోను పరిశ్రమలలోను సుప్రసిద్ధులైనవారు పలువురు పురుషులున్ను స్త్రీలున్ను యీ సంఘానికి ఉపాధ్యక్షులుగా వున్నారు. డేవిసుబిలు ధారనుడైకుగారు ఉపాధ్యక్షులలో నొకరుగా వున్నారు. వి. కే. కృష్ణమేనోనుగారు కార్యనిర్వాహక సంఘమునకు అధ్యక్షుడు. గ్లాస్గోలోను బర్మింగుహాంలోను కూడా యిటువంటి సంఘములను యేర్పరుస్తున్నారు ఇండియాలో యేర్పడిన దారుణమైన క్షేమమునకు సంబంధించిన వార్తలను యీ సంఘంవారు యెప్పటికప్పుడు బ్రిటనులో ప్రజలకు తెలుపుతూవుంటారు. ఈనెల 24 వ తేదీని యీ సంఘంవారి సభజరిగింది. ప్రపంచంలో చాలాచోట్ల బ్రిటను దొరతనంవారు ఆహారధాన్యాలను విస్తారంగా నిలువచేసి వుంచారు. వీటిని వెంటనే యిండియాకు పంపవలెను. ఇందుకు కావలసినన్ని స్టీమరులను సమకూర్చవలెను. అని బ్రిటను దొరతనంవారిని కోరుటకు యీ సభవారు నిశ్చయించారు. దీనినిగురించి బోర్డు ఆఫ్ ట్రేడు అధ్యక్షునితోను యితర మంత్రులతోను మాట్లాడడానికి వీరొక ఉపసంఘమును యేర్పరిచారు.

భారతసమస్య – అమెరికా ప్రముఖుని సూచన

అమెరికా ప్రముఖుని సూచన

న్యూయార్కు, సెప్టెంబరు 27:—

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో యేర్పరచబడిన ఇండియా కౌండుసెలిలు సంఘానికి అధ్యక్షుడైన గయి ఎమెరీ షిప్పరుగారు నేడు న్యూయార్కు టైమ్సు పత్రికకు వ్రాసినలేఖలో వారు యీరీతిగా వ్రాశారు.

ఇండియాలో వెంటనే ప్రజాప్రతినిధుల ప్రభుత్వమును యేర్పరచవలెను. ఇందుకు కావలసిన యేర్పాటుల నన్నిటిని చేయవలెనని ఇండియా కొత్త రాజప్రతినిధికి బ్రిటను ప్రభుత్వమువారు ఉత్తరువు చెయ్యవలెను అని మా సంఘంవారు బ్రిటనుప్రభుత్వంవారిని గట్టిగా కోరారు. ఇండియాకు సైకొంటు వావెలుగారిని రాజప్రతినిధిగాను, ఆసియాఖండంలో ఆగ్నేయ భాగంలో మౌంటు బాటను ప్రభువును ప్రధానసేనానిగాను బ్రిటనుప్రభుత్వంవారు నియమించడం వల్ల అమెరికాలో ప్రజల కందరికిన్నీ కూడా అధికమైన సంతృప్తి కలిగింది. సమస్యలను పరిష్కరించడంలో వీ రిద్దరున్ను మిక్కిలి సమర్థులే. సేనలను నడిపించడం మొదలైన సాంగ్రామికవిషయాలలో వీ రిద్దరుకూడా అత్యధికమైన విఖ్యాతిని పొందగలిగారు. కాని ఇండియాలో యేర్పడిన అవస్థంథనమును తొలగించడానికి అసదృశమైన రాజనీతిజ్ఞతకూడా వుండితీరవలెను.

అక్షదేశాల ఒడంబడిక వార్షికోత్సవం

జర్మను విదేశాంగమంత్రికి జపాను విదేశాంగమంత్రి తంతి

రిబెన్‌ట్రాప్ ప్రసంగం

లండను, సెప్టెంబరు 27:—

అక్షదేశాల ఒడంబడిక తృతీయ వార్షికోత్సవమును ఇటలీ మినహా జర్మనీ జపాను దేశాలు యీదినం జరుపుచున్నవి. జపాను విదేశాంగ మంత్రి మమోరుషిగెమిట్సుగారు రిబెన్‌ట్రాప్‌గారికి ఈక్రిందితంతి పంపినట్లు జర్మను ఓవర్సీస్ వార్తాసంఘం దెలుపుచున్నది.

"మన రెండుదేశాలు యుద్ధము మధ్యనున్నప్పటికిని యూరోపులోను, తూర్పు ఆసియా ఖండంలోను నూతన వ్యవస్థ నిర్మాణమును సాధించుట కిప్పటికే శక్తివంతమైనందుకు ఘనులగు మీతోపాటు నాకు కూడా ఆనందమగుచున్నది. జర్మనీ, జపాను దేశాలు పరస్పరము పూర్తిగా సహకారముతో మెలగిన యడల తప్పక తుది విజయము చేకూరగలదనే దృఢనిశ్చాసమును నేను మళ్లీ దెలుపుచున్నాను."

ముసోలీని ప్రభుత్వమును జపాను అంగీకరించెను

ముసోలీని ఫాసిస్టు రిపబ్లికను ప్రభుత్వమును జపాను అంగీకరించినదని జర్మను వార్తాసంఘము దెలుపుచున్నది.

జర్మనువ్యాఖ్య

బర్లిన్, సెప్టెంబరు 27:—

జర్మను వార్తాసంఘ రాజకీయ విలేఖరి యిట్లు దెలుపుచున్నాడు.

భీకరయుద్ధములు జరుగుచున్న యీ సమయము అక్షదేశాల ఒడంబడికోత్సవాల జరుపుటకు తరుణముకాదు. ఈ ఒడంబడిక చేసుకొన్నదేశాలు మేలురాని కీడురాని అవిచ్ఛిన్నముగా నుండును.

రిబెన్‌ట్రాప్ ప్రసంగం

త్రికూటరాజ్యాల ఒడంబడిక వార్షికోత్సవ సందర్భమున జర్మను విదేశాంగమంత్రి హెర్‌వాన్ రిబ్బెన్‌ట్రాప్‌గారు మాట్లాడుతూ బోల్షివికుల ఉపద్రవం పూర్తిగా తొలగింపబడేవరకు జర్మనీ ఆయుధములు క్రిందపెట్టదనిరి. రిబ్బెన్‌ట్రాప్‌గారు జర్మను రేడియోలో యిట్లు ఉపన్యసించిరి. యూరోపుదేశాలు బ్రిటను అమెరికాలనుండి ఎంతసహాయం అపేక్షించవచ్చునో ఇటలీగతి జూచి అరయవచ్చును, దక్షిణ ఇటలీలోనుండే జర్మనులను అరికట్టి ముసోలీనిని మిత్రదేశాలకు ఒప్పగిస్తామని ఇటలీరాజు యువరాజునూచించిన మరతులకు బదులుగా ఇటలీ ఎట్టి సంధిమరతులు బడయగల్గెనో అందరికి తెలిసినవిషయమే. దేమరతుగా శరణాగతి కావలసినగతియే తుదకు ఇటలీకి పట్టెను. అక్షదేశాలలో 25 కోట్ల జనులు ఐక్యతతో యూరోపులోను తూర్పుఆసియాలోను తమ దేశాలకుగాను ఎంతైనను త్యాగము చేయ సిద్ధముగా నున్నారు. జర్మను ప్రజలయు తమ మిత్రదేశాల యొక్కయు శక్తిసామర్థ్యములవలన శత్రువులు సరిగాఆరయలేదనియే నా నమ్మకము. రాబోవు యుద్ధములను మన మెంతటి అచంచలమైన నిబ్బరముతో ఎదుర్కొనగలమో వారికి తెలియదు. ఎంత ఉధృతమైన పోరాటములు సాగినను, యూరోపు శిబిరమువద్ద మన సేనలు అసమాన ధైర్య సాహసములతో పోరాడగలవు.

ముసోలీని సందేశం

త్రికూటరాజ్యాల ఒడంబడిక వార్షికోత్సవ సందర్భమున ముసోలీనీగారు ఇటలీ ప్రజలకు యీ క్రింది సందేశము తెలిపినట్లు జర్మను వార్తాసంఘము యీరాత్రి చెప్పెను. ఫాసిస్టు ఇటలీ జాతీయ సోషలిస్టు జర్మనీ జపాను సామ్రాజ్యములు వెనుకచేసుకొన్న ఒడంబడిక వార్షికోత్సవము సమయమునకు సరిగా నేను నిర్బంధవిముక్తుడై ఇటలీని చేరగల్గి యుండుట శుభశూచకమని నేను తలుస్తున్నాను. రిపబ్లికను ఫాసిస్టు ప్రభుత్వము విజయము చేకూరేవరకు సర్వశక్తులతో పోరాడ సంకల్పించియున్నది. ఇటలీ పరువు ప్రతిష్ఠపోవునట్లు రాజుచేసిన చర్యవల్ల కలిగిన అవమానము రిపబ్లికను ఫాసిస్టు ఇటలీ రక్తముతో కడిగివేయును. రిపబ్లికను ఫాసిస్టు ఇటలీ వెనుకటివలె అదే ఉత్సాహము విశ్వాసములతో అక్షదేశాల కూటమిని బలపరుచును.

ఇటలీ కాలనీల సమస్య

ఇటలీప్రభుత్వకోరికలు - మిత్రరాజ్యాల వైఖరి

ఒకదక్షిణ ఇటలీనగరం, సెప్టెంబరు 28:—

మిత్రమండలి ప్రతినిధులు, ఇటలీరాజుతోనూ, బొడాగ్లియో ప్రభుత్వంతోనూ సంభాషణలు నెరపుచున్నారని రూటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు:

మూడు ముఖ్య విషయాలపై నిర్ణయాలకు రావటానికి వీరి కింతకాలం పడుతోంది. ఆఫ్రికాలో ఇటలీ కిదివరకున్న సోమాలిలాండు, పొట్రీయా, ట్రిపోలీలు ఇటలీకే ఉండవలెనని బొడాగ్లియో ప్రభుత్వవాదకులు ఇటలీధూళాగం వినా ఇతర సామ్రాజ్యసందర్భంలో ఎల్లాంటి మాట ఇవ్వటానికి మిత్రులు నిరాకరిస్తున్నారు. బొడాగ్లియోప్రభుత్వాన్ని అంగీకరించటమా లేక ఇటలీదాస్యవిమోచన సంఘంగా పేరిని పరిగణించటమా అనే ఇంకో సమస్య వీరిని బాధిస్తోంది. బొడాగ్లియో చేతిక్రింద ఉన్న దేశం బహు స్వల్పం. అదీ అంత లక్ష్యం చెయ్యదగింది కాదు. అందు ఇటలీ రాజు, మార్షల్ బొడాగ్లియో సేనానాయకులు నౌకా, విమానశాఖామంత్రులు సప్లయి, ఫైనాన్సు దేశాంగమంత్రులు ఉన్నారు. ఇంకా ముఖ్యమైన ఇటాలియనులు ఇటు మ్రొగ్గినకొద్దీ ఈ ప్రభుత్వాన్ని మరింత ప్రాతినిధ్యం కలిగినదాన్నిగా చేద్దామని వీరి సంకల్పం. ఇటలీని మిత్రరాజ్యాలతో చేర్చుకోవటంవల్ల ఫ్రెంచివారు యుగోస్లావ్‌ల, గ్రీకులు, తదితరులు ఎల్లా అనుకుంటారో ఏమి చేస్తారో గూడా చూడవలసి ఉంది.

స్వతంత్ర ఇటలీనాయకుని అభిప్రాయం

న్యూయార్కు, సెప్టెంబరు 27:—

స్వతంత్ర ఇటలీ ఉద్యమనాయకుడు కౌంట్ స్ఫార్జా ఇటలీ సామ్రాజ్య శిథిలాన్ని గూర్చి చెబుతో, "తమకుగా తాము జర్మనులను అంత ధైర్యంగా ఏదురుబూనుకున్న ఇటాలియన్ల మనస్సుకు ఇల్లా క్షోభం కలిగించ ఏమి న్యాయం అని అడుగుకున్నాడు. లిబ్యా, ఇరిట్రియా, సోమాలిలాండు ఇటలీ కుండా లంటూ డొడకనీస్ ద్వీపములను గ్రీసుకు ఇవ్వాలన్నారు.

జర్మను యుద్ధనావల విధ్వంసం

జర్మను నావికులే చెడగొట్టిరి

స్టాక్‌హోం, సెప్టెంబరు 27:—

యిటలీ నౌకాదళము శరణాగతి అయిన వార్త వినగానే నాల్వేలో ఆల్టెన్‌ఫోర్డు రేవులో నుండిన టర్బిట్జు స్కార్నహార్స్టు లడ్జో అను మూడు పెద్ద జర్మనునావలను వాటి నావికులే చెడగొట్టి నాశంచేసిరని వార్త తెలిసినట్లు రాయిటరు విలేఖరి దెలుపుచున్నాడు. ఈ నావ లెంతవరకు నాశము యైనో తెలియదు గాని స్కార్నహార్స్టు మాత్రం ఒకవైపు ఒరగియుండినట్లు తెలుస్తున్నది. ఆ నావలు మరమతు చేయుటకు మరుకుగా ప్రయత్నములు సాగుచుండెనని ఒక వ్యక్తి దెలిపెను.

బర్మాపై దాడులు

రైల్వేమార్గాలకు బండ్లకు బాంబు దెబ్బలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:—

అమెరికను బాంబర్లు సెప్టెంబరు 26 వ తేదీని మాండలేప్రాంతములోని రైలుమార్గములను రైలుపెట్టెలను బాంబు చేసెను. క్యాక్సెనద్ద రైల్వేయార్డులు కూడా బాంబులచే తీవ్రముగా నష్టపరుపబడెను. యొంగ్యాన్ యందు మూడు భవనాలకు బాంబు దెబ్బలు సూటిగా తగిలినందున ధ్వంసమయ్యెను.

లెట్పాడన్ రైల్వేయార్డులమీద కూడా జయప్రదముగా మంచి ఫలితములతో దాడి జరిగెను. శత్రువుకు అపారనష్ట మేర్పడెను. సెప్టెంబరు 25వ తేదీని అమెరికనువిమానాలు మాల్మీను దక్షిణకోస్తాలో తాన్‌బ్యూజాట్ రైల్వేయార్డులను బాంబుచేసి తిరిగి వచ్చుచుండగా శత్రు పోరాటవిమానాలు అటకాయించెను. అపుడు అరగంటసేపు విమాన యుద్ధం జరిగెను. అనేక శత్రువిమానాలు చెడగొట్టబడెను. మిత్రవిమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను.

ఆర్. ఏ. యస్. విమానాలు సెప్టెంబరు 26 వ తేదీని సిన్మాఖాయందలి రైల్వే లక్ష్యాలను, ప్యాబ్వేస్టేమను మయూనదిలో పడవలను తీవ్రముగా బాంబుచేసి శత్రువుకు విశేష నష్టం కలిగించెను.

అరఖానులో ఋతిడాంగకు సైరుతియందు గల జపానువారి లక్ష్యాలను బ్రిటిషు విమానాలు అతి క్రిందుగానుండి బాంబు చేసెను. మన విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను.

ఇటలీలో మిత్రవిజయాలు

మరికొన్నిప్రాంతాల ఆక్రమణ

లండను, సెప్టెంబరు 27:—

మార్గెరిటాడిసావోయ్‌ను గూడ బ్రిటిషు సేనలు స్వాధీనపరుచుకొనినవి. ఈ పట్టణము బఫాంటోకు ఉత్తరముగ 5 మైళ్ల దూరమున, మాన్‌ఫోరిడోనియా సింధుశాఖ తీరమున నున్నది.

అయిదవ సైన్యము కాలాబ్రిటో, కాస్యానోను ఆక్రమించుకొనెను.

ఎనిమిదవ బ్రిటిషు సైన్యము, ఇటలీ పూర్వతీరమున, అఫాంటోనదిని దాటెనని ఆల్జీర్సు రేడియో ప్రకటించెను. అఫాంటోకు ఉత్తరమున గల సెరిగ్నోలా, మూరోపట్టణములనుగూడ ఎనిమిదవ సైన్యము ఆక్రమించుకొనెను.

ఫిఫ్త్ జర్మను సేనానియగు మార్షల్ కెస్సర్లింగు కనసేనల నన్నిటి నిపుడు నేపిల్సు రక్షణార్థం ఆయత్తపరచుచున్నటులున్నది. బ్రిటిషు పంచమదళమును, అష్టమదళమును, నిన్న జర్మను సేనలను, తూర్పు పశ్చిమ ఉభయ పార్శ్వములనుండి దెబ్బతీయుటకు సంరంభించి ముందుకు చొచ్చుకొనిపోయెను. దక్షిణమునుండి మరికొంత సైన్యము జర్మనులు వెండాడుచున్నది. మూడువైపుల నుండియు ముంచుకొని వచ్చుచున్న ఈ ప్రమాదమునుండి తప్పించుకొనుటకుగాను మార్షలు కెస్సర్లింగ్ తనసేనల త్వరితముగ వెనుకకు ఉపసంహరించుకొనవలసి వచ్చెను. జర్మనుసేన లీధముగ మధ్యరంగమున నిన్న 12 మైళ్లు వెనుకకు తగ్గెను. జర్మను లీ విధముగ నుపసంహరించుకొనుటలో నేపిల్సు వైపునకు చేరుచున్నారు. దీనినిబట్టి నేపిల్సుపైకి దక్షిణమునుండియు తూర్పునుండియు ముంచుకొనివచ్చుచున్న మిత్రసేనలను సాధ్యమైనంత రకము నిరోధించుటకు మార్షలు కెస్సర్లింగు సంకల్పించుకొనెనని దీనినిబట్టి భావింపవలసియున్నది.

నేపిల్సు యుద్ధము

నేపిల్సునగర మైదానముకొరకు జరుగవలసిన పోరాటము సమీపించినది. బ్రిటిషు పంచమదళము పురోగమ్యమును ప్రారంభించిన తరువాత, దుర్భేద్యమగు పర్వతశిఖరములందలి శత్రునిలయముల నిర్మూలించుకొనుచు ఇంతవరకు అయిదుమైళ్ల దూరము ముందుకు పోగల్గెను. జర్మను లీ ప్రాంతములలో భీకరముగ ప్రతిఘటించి పోరాడుచున్నారు. ఇపుడిక మైదానమును ప్రవేశించుటకు గలకుడి పర్వత పంక్తులకొరకు పోరాటము సాగుచున్నది. ఇంకను జర్మను లీ పర్వతములలో నున్నారు. మిత్రవిమానములు, పెద్దబాంబు ఫిరంగులు, సాలెర్నో సింధుశాఖనుండి మిత్రనౌకాశతఘ్నులుగూడ బ్రహ్మాండమగ అగ్నిగోళముల వర్షించుచు శత్రుస్థావరములనస్థచేయుచున్నారు. ఇచట మిత్రసేనలు ఆక్రమించుకొనిన పర్వతశిఖరములనుండి, నేపిల్సు నగరమునుండి పైకెగయుచున్న ధూమజ్వాలల చూడవచ్చును. నిన్న నిచట జరిగినంత దారుణపోరాటము యింతవరకు సిసిలీ, ఆఫ్రికా రంగములం దెక్కడను జరిగియుండలేదు. రంగము పొడుగుననునుగూడ జర్మనులు ఆత్మరక్షణ కవచరమగు పోరాటములు సాగించుచు వెనుకకు ఉపసంహరించుకొనుచున్నారు.

మార్షలు గ్రాజియానీ హత్యాప్రయత్నం

జ్యూరిక్, సెప్టెంబరు 27:—

ముసోలీనీగారి కొత్తప్రభుత్వంలో దేశరక్షణమంత్రి యగు మార్షలు రుడోల్ఫో గ్రాజియానీగారు శనివారంరాత్రి ఇటాలియను ఆఫీసర్లకు ప్రజలకు గావించిన ఉపన్యాసము అనంతరము ఆతనిని చంపుటకు ప్రయత్నం జరిగినదని యిక్కడ రూఢిగా వార్త తెలియవచ్చింది.

కావలెను

టెక్నికల్ ట్రెయినింగు సెంటరులో ఫిట్టర్లకు, మిస్త్రీ ఇన్‌స్ట్రక్టరుగా పని చేయుటకు, తెలుగు మాతృభాషగా గలిగి, యోగ్యతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము రు. 70-10-120. వివరములకు:—రి వరెండు జి. సమ్మర్ ఫీల్డు హౌస్, మూపరింటెండెంటు, యు. యల్. సి. యం. ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

రైళ్ల రాకపోకలలో 1943 సం అక్టోబరు 1-వ తేదీనుంచి అమలులోనికి వచ్చే టైంటేబిల్సు కీయీరైల్వే తాలూకు స్టేషనులలోను, పుస్తకశాలలలోను యిపుడు అమ్మబడుచున్నవి.

ధర రు. 0—4—0

ప్రకటన

కోదాడు గ్రామంలోవున్న శ్రీ రఘునాథ రయిసు గ్రౌండునట్ అండ్ ఆయిల్ మిల్లు కంపెనీ ఫ్యాక్టరీని ఒక్క సంవత్సరం 11 మాసములు వర్కింగు చేసుకునే అర్హత కంట్రాక్టును 1-10-43 సాయంత్రం 4 గంటలనుండి సదరు మిల్లుఆవరణలో వేలం వేయబడును. మరిద్ద వివరములను తెలుసుకొనవచ్చును.

నాగుబండి పద్మయ్య,
పారేపల్లి సూర్యనారాయణ,
అధికారంపొందిన యేజెంట్లు :
కోదాడు N. S. Ry. (నిజాంరైల్వే)

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు టెండర్లు సీలవడమైనవి. టెండర్లు సీలు జేసి 26-10 43 తారీఖున సాయంత్రము 4 గంటలలోగా కడప డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరువారికి చేరునట్లు పంపుకొనవలెను. ఈ పనులకు సంబంధించిన ప్లానులు వగైరా యితర వివరములు తెలుసుకొన గోరువారు డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరువారి ఆఫీసులో ఆఫీసు జరుగుకాలములో తెలుసుకొనవచ్చును. టెండరు నమూనా ఫారములు ప్రతి ఒకటికి రు. 2/- రుసుము కట్టిన యెడల ఇవ్వబడును.

1. పెన్నారు నదికి సిద్దవటము దగ్గర కాజ్వేపని. రు. 99000
2. ముద్దనూరు జమ్మలమడుగు రోడ్డులో మైలు 10/4, 11/2 లో పెన్నారు నదికి కాజ్వేపని. రు. 62900
3. కోడూరు చిట్వేలిరోడ్డులో 0/ మైలులో నుండంగనదికి కాజ్వేపని. రు. 15500
4. కడప బాలపల్లిరోడ్డు 52/5 మైలు నుండి ఎర్రనంట్ల కోటకు రోడ్డువేయుట. రు. 38000

హెచ్. ఆర్. శాయోజిరావు,
డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయరు, కడప, 24-9-43

బెంగాల్ నాగపూర్ రైల్వే కం॥ లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితం)

నోటీసు

పూజా శలవులు

యుద్ధ పరిస్థితులవలన ఈ సంవత్సరం దుర్గా పూజాశలవులకు మామూలు తగ్గింపు ఛార్జీలు యిచ్చుటకు వీలుబడదు.

ఇంతేకాకుండ రైళ్ల రాకపోకలు చాలాభాగం తగ్గించబడెను. పూజా శలవులలో ప్రత్యేక రైళ్లునడుపబడవు. ఉత్సవానికి ప్రయాణము చేయువారికి అధిక స్థలము ఏర్పాటు చేయబడదు.

తప్పని పరిస్థితులనేగాని, పూజా శలవులలో ప్రయాణం చేయకుడు. యిది మీ మంచికొరకే.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

సవామేహం, మేహ పొడలకు
పాలసుగంధితైలం
సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, స్త్రీలనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో నిజాయుగం.
20 తులా డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రకటన

రేపు మహాలయామావాస్య యగుటచే, మా కార్యాలయమునకు సెలవు. రేపు ఆంధ్రపత్రిక వెలువడదు. తిరిగి గురువారము వెలువడును.

మేనేజరు.

గంటలపంచాంగం

స్వభాను నం॥ భాద్రపద బ॥ అమా॥ 1943 నం॥ సెప్టంబరు 29 బుధవారం

బు॥ అమా సా 4-58 ఉత్తమ 1-14 దుష్టం రా 10.12 ల 11-54 కు

గు॥ ప్రథమ సెప్టంబరు 30 గురువార

గు॥ ప్ర సా 5 55 హస్త మ 2-50 కర్షణ రా 11-12 ల 12-52 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ భాద్రపద బ॥ చతుర్దశి మంగళవారము

ఖద్దరు - గాంధిజయంతి

భారతదేశంయొక్క సంపదభ్యుదయం భారతదేశంలోవుండే ఏడు లక్షల గ్రామాల సత్వరాభివృద్ధిపైన ఆధారపడివున్నది. గ్రామపరిశ్రమలు వృద్ధరించబడితేనే గ్రామసౌభాగ్యం వృద్ధికాదు. గ్రామపరిశ్రమలలో ప్రస్తుతం ఖద్దరు మించిందిలేదు. కాబట్టి భారతదేశంయొక్క ఆర్థికాభివృద్ధి ప్రధాన గృహపరిశ్రమయైన ఖద్దరు వ్యాప్తిపై ఆధారపడివున్నదనడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు 1942-43 సంవత్సరంలో అఖిల భారత చరఖాసంఘం ఆంధ్రశాఖ తరపున నూలు వడుకువారు, నేసేవారు, ఏకులు చేసేవారికి మొత్తం 44 వేల మంది ప్రజలకు పనికలిగింది రమారమి ఐదులక్షల రూపాయల ద్రవ్యం వీరందరికీ పంచిపెట్టబడ్డది. ఈ సంవత్సరంలో మొత్తం ఖద్దరు వుత్పత్తి రు 7,75,000. అమ్మకం రు 10,90 000. ఏటేటా ఇంతవిస్తారంగా వ్యాపారం జరుగుతూ ఇంతమంది ప్రజలకు జీవనాధారం కలిగిస్తూ వుండే గృహపరిశ్రమ మరొకటి లేదని పై అంకెలవల్ల రుజువౌతున్నది. ఇంతటి వ్యాప్తి ఈ పరిశ్రమకు కేవలం అధికారేతర ప్రయత్నంవల్లనే సమకూరిందన్నప్పుడు ఈ వుద్యమంయొక్క విలువ మరింత స్పష్టంగాకపోదు.

ఈ వుద్యమంయొక్క నిజతత్వాన్ని గుర్తించి, దేశంలో దీని పునరుద్ధరణకు కారణభూతుడైనవాడు గాంధిమహాత్ముడు. రెండు దశాబ్దులకు పైగా గాంధిమహాత్ముని అమోఘకృషివల్లనే ఖద్దరుద్యమానికి దేశంలో కేడింతటి వ్యాప్తి కలిగిందనటానికి సందేహంలేదు. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమంలో ఖద్దరు ప్రధాన స్థానం వహించటానికి కారణం లేకపోలేదు. ఖద్దరు కాంగ్రెసువాదులకు దీక్షావస్త్రమేకాదు. ఖద్దరు ధారణ కేవల జాతీయతకు చిహ్నమేకాదు. ఖద్దరువ్యాప్తి స్వాతంత్ర్య సాధానికి సోపానమే కాదు. ఖద్దరుద్యమం స్వదేశీపరిశ్రమ యొక్క సముద్ధరణ. ఖద్దరు దరిద్ర నారాయణుని పాలిటి కల్పవృక్షం.

అదుచేతనే దరిద్రనారాయణుని ప్రతినిధియైన గాంధిమహాత్ముడికి ఖద్దరు ప్రియతమమైనది. అక్టోబరు 2 తేదితో గాంధిమహాత్మునకు 74 సంవత్సరాలు నిండి 75 సంవత్సరం ప్రారంభించబోతున్నది. లోకోత్తరుడైన ఈ మహనీయుని జన్మదినోత్సవ సందర్భంలో అఖిలభారత చరఖాసంఘం వారు ఈ నెల 25 తేది మొదలు అక్టోబరు 10 తేది వరకు ధరలు తగ్గించి ఖద్దరు అమ్మకం వృద్ధిచేసినీ, తదితర విధాల ఖద్దరువ్యాపకం అభివృద్ధి చేయటానికి సంకల్పించారు. భారతభాగ్యసంధాతయైన మహాత్ము డిప్పట్టున కారాగారబద్ధుడైవుండటం బట్టి భారత జాతికేగాదు, సర్వమానవకోటికీ దురదృష్టమని చెప్పక తప్పదు. అయినా, ఆత్మశక్తి సంపన్నుడవటంచేత చెఱవెలుపల వున్నా, చెఱలోపలవున్నా మహాత్ముని ప్రభావానికి హెచ్చుతగ్గు లుండవు. ఆంధ్రదేశం గాంధి జయంతిని యథోచితంగా జరిపితీరుతుంది; అందుకు సందేహంలేదు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గాంధిమహాత్మునకు అత్యంత ప్రియమైన ఖద్దరును అభిమానించి ఆంధ్రమహాజనులు మహాత్ముని పట్ల తమ భక్త్యాదరాగాలు ప్రకటించవలెనని ఆశిస్తున్నాము.

అవసరమైతే 93 సెక్షను అమలు జరుపవలెను

కలకత్తా పౌరసభ తీర్మానము

కలకత్తా, సెప్టెంబరు 27:—

అఖిలపక్ష మంత్రివర్గనిర్మాణం సాధ్యపడకపోతే బంగరాష్ట్రపరిపాలనను భా. రా. 93 సెక్షనుప్రకారం గవర్నరే నడుపవలెనని యూనివర్సిటి ఇన్‌స్టిట్యూటులో ఆహారపరిస్థితిని చర్చించటానికి జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు. మహారాజ శ్రీచంద్రనంది (కాసింబజారు) గారధ్యక్షత వహించారు.

62 చావులు

నిన్న ఆసుపత్రులలో 52మంది క్షుద్రోగులు మరణించారు. 62 మందిని బయటకు పంపేశారు. 156గురు కొత్తకేసులుచేర్చుకున్నారు.

బోగ్రాలో కలరా

కొందరు వర్తకులపై ప్రభుత్వం అభియోగం తెచ్చినందున కొన్నాళ్లుగా కొట్లల్లో బియ్యం దొరకటంలేదు. ఇవాళ కొంతమందికి రేషనుకార్డు లున్నవాళ్లకు చౌకధరల దుకాణాల్లో జిల్లామేజస్ట్రేటు ఉత్తర్వుపై కొద్దిగ బియ్యం దొరికింది. క్షుద్రోగులు తుడుచుకోపతండాలుగా వస్తున్నారు. పట్టణంలో కలరా ప్రవేశించింది. కొంతమంది చచ్చిపోయ్యారు.

పత్రికల సహాయం

జన్మభూమి, నూతన గుజరాత్ పత్రికలు క్షామ సహాయనిధి రూ 8,28,000/- వరకు చేరింది. రెడ్‌క్రాస్ నిధి మూడులక్షలైంది

"కలకత్తాలో పెచ్చు పెరుగుతూన్న క్షుద్రోగులకు సహాయంచేసే బజాటకు పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. వారిసంఖ్య లక్షదాకా ఉండదు. కాని చాలామంది వస్తున్నారు" అని రెవెన్యూమంత్రి ముఖర్జీ గారు కౌన్సిలులో ఇవాళ ఒకసభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

24 పరగణాలు, హుగ్లీ, హౌరా, మిడ్నాపూర్ జిల్లాలలో 12 సహాయ కేంద్రాలు, వైద్యసౌకర్యాలతోగూడా ప్రభుత్వంవారు ప్రారంభించారు. ఇందు 57,000 మందికి పైగా ఆశ్రయం దొరుకుతుంది.

నాఖాలీలో స్థితి

నాఖాలీ ఆసుపత్రిలో మూడునెలలపాటు 100 క్షుద్రోగులకు, ఉంచటానికి 50 మంది అనాథబాలిక బాలురు మూడునెలలు పోషించటానికి ఏర్పాట్లు జరుగుతున్నయ్. ఎమర్జన్సీ ఆసుపత్రులలోనూ, ఇతరచోట్ల 1000 క్షుద్రోగులకు ఆశ్రయం ఇవ్వటానికి, 300 పిల్లలకు పాలు ఇవ్వటానికి, 500 మందికి అన్నం పెట్టించటానికి ముస్లింఛాంబర్ ఆఫ్ కామర్సుతరపున ఇసఫానిగారు యేర్పాటు చేశారు.

డక్కాలో ఘోరస్థితి

బొంబాయి సహాయసంఘ కార్యదర్శి ఎస్. జి. సాగారు డక్కాప్రాంతాల పర్యటనం చేసినమీదట డక్కా బార్ అసోసియేషను సమావేశంలో ఇల్లా చెప్పారు ఎక్కడచూచినా వేలకొలది స్త్రీలు పురుషులు అస్థిగతప్రాణులైపోయారు. పిల్లలు శిశువుల చేతుల్లో చూస్తూండగానే చచ్చిపోతున్నారు. తల్లితండ్రులగోల చెప్పనలవి కాదు. బెంగాల్‌లోకి బియ్యం వాగ్దానాన్ని కొట్టివస్తున్నాయని వింటున్నా ఈ అభాగ్యుల సంఖ్య తగ్గలేదు. అహమదాబాదు బొంబాయి మిల్లుయజమానులు కట్టుకోవటానికి వాళ్లకు బట్టలు పంపుతారు.

బెంగాలులో దుర్భర క్షామము

రాష్ట్రీయ ఎసెంబ్లీలో చర్చ

కలకత్తా, సెప్టెంబరు 27:—

ఆహారస్థితి విషయమై రెండురోజుల నుండి బెంగాలు ఎసెంబ్లీలో జరుగుచుండిన చర్చ నేడు సమాప్తమయ్యెను. సివిల్ సప్లయిశాఖ మంత్రి ప్రకటన చాలా అసంతృప్తికరముగాను, ఆశాభంగకరముగా నున్నదని అధికార కాంగ్రెస్ పార్టీవారు గావించిన ప్రతిపాదనము 122-88 వోట్లచే వీగిపోయెను. తక్కిన ప్రతిపాదన లన్నియు వోటుతీసుకుండ వీగిపోయెను. సభ రేపటి వరకు వాయిదాపడినది.

దుర్భర క్షామపరిస్థితులు

దుర్భరక్షామము చెలరేగుచున్న మిడ్నాపూరుజిల్లానుండి మరియొక చోటికి పద్ధతీసుకొని పోవుచున్న ఒక బోటుపటము నేటి చర్చలో సభవారికి చూపబడెను. ఇది సభవారి కిర్దుగానుండదగునాయన విషయమై చర్చజరిగెను. నిర్ణయము తరువాత గావించెదనని స్పీకరు చెప్పెను.

కలకత్తా స్థితికంటె జిల్లాలో పరిస్థితు 10 రెట్లు దుర్భరముగా నుండెనని ప్రతిపక్షవర్గసభ్యులు చెప్పిరి. మిడ్నాపూరు లోతుధాన్య డొకడు మాంసపు ముక్కనమింగుచు ఊపిరాడక చచ్చిపోయెనని ఒక సభ్యుడు చెప్పెను.

వజ్లుల్ హక్కుగారు

ప్రతిపక్షనాయకు డైన హక్కుగారు నూట్లాడుచు రాష్ట్రీయులో క్షామము తాండనాడుచున్న దనియు, బియ్యమే అపురూపమయ్యెననియు, తాను మంత్రిగా నున్నప్పుడు మణుగునకు 15 నుండి 20 రూపాయలమ్ముచుండిన బియ్యము యిప్పుడు మణుగుకు 80 రూపాయ లమ్ముచుండె నని రు చెప్పెను. ఈ మాట అబద్ధమని సివిల్ సప్లయి శాఖమంత్రి చెప్పగా విచారణ చేయుచో నిజమో అబద్ధమో తేలునని హక్కుగారనిరి. బెంగాలు ప్రభుత్వమువారు ప్రజలకు ఆహారము సమకూర్చు ప్రధాన బాధ్యతను విస్మరించుటమాత్రమే గాక పత్రికావార్తలను నిషేధించి అపకీర్తిపాలైరని హక్కుగారు చెప్పిరి.

సుహార్వర్దీగారి వ్రక్కుత్తరము

సివిల్ సప్లయిశాఖ మంత్రి సుహార్వర్దీగారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు యిట్లు చెప్పిరి:—

రాష్ట్రములో ధాన్యము కొరవగా లేదని చెప్పియుండలేదు. ధాన్యము కొరవగా నున్నదని చెప్పినంత మాత్రమున ప్రయోజనము లేదని చెప్పితిని. ఈ కొరతను తొలగించుటకు నే నన్నిచర్యలు గైకొంటిని. మిడ్నాపూరుండి యెప్పుడు బియ్యము యితర ప్రాంతములకు పంపియుండే లేదు పైగా దుస్థితిలో నున్న ప్రాంతములకు కోటాలను-యిబ్బడి చేసితిమి.

బెంగాలు ప్రభుత్వ లాభములు

బెంగాలు ప్రభుత్వంవారు చాలా లాభములు పొందుచుండిరను ఆరోపణకు నేను ఇండియా ప్రభుత్వమువారికిని, పంజాబు ప్రభుత్వమువారికి సంజాయిషీ యిచ్చితిని. ఈ సంజాయిషీ పంజాబు ప్రభుత్వమునకు సంతృప్తి కలిగించెను. ఏనను లోపమెచ్చటనున్నదో పంజాబు ప్రభుత్వంవారు తెలిసికొరిరి. నిజమేమన, మొదట బెంగాలు ప్రభుత్వంవారు గోధుమల మీదను, గోధుమపిండి, రవ్వ మున్నగువానిమీదను లాభములు పొందుచుండిరి. దీనికి కారణమేమనగా, రాష్ట్రమునకు చాలా ధాన్యము పంపుటకు వాగ్దానములు జరిగియుండెను. ఈ ధాన్యములను నిలువచేయుటకు పిండిగా చేయుటకు యేర్పాట్లు జరిగెను. కాని వాగ్దానము గావింపబడిన పరుకంతయు రాలేదు. గోధుమల సలహా సంఘమువారి సలహా ననుసరించి అప్పుడు సరలు నిర్ణయింపబడెను. ప్రభుత్వంవారికి పూర్వానుభవంలేకపోయెను. కొంత అనుభవం కలిగిన తరువాత సేరుకు 6 అణాలు తగ్గించితిమి. పంజాబు, సం॥ రా॥ ములు వాగ్దానము చేసిన సరుకు వచ్చుచో లాభములన్నియు తుడుచుకొనిపోవుట మాత్రమే గాక, రాష్ట్రీయాదాయమునుండి మనము 6 లక్షలు చెల్లింపవలసివచ్చును. సమస్యా పరిష్కారమునకు సభ్యులందరు తోడ్పడవలెను.

వాకరుగారు

రాష్ట్రములో దుర్భరక్షామము తాండవించుచుండెననియు, ఈ స్థితిని తొలగించుటకు విదేశమునుండి ధాన్యము తెప్పింపవలెననియు ఐరోపీయ గ్రూపుసభ్యుడు వాకరుగారు చెప్పిరి. ధాన్యము పంపుటకు బ్రిటిషు ప్రభుత్వము వీలైన సహాయము చేయుచుండెనని ఇండియామంత్రి చెప్పినమాటకు ఆయన సంతసించి, రాష్ట్రములకు న్యాయముగా ధాన్యము పంచుభాగ్యతను ఇండియా ప్రభుత్వము వహింపవలెనని కోరెను. బెంగాలు స్థితి గోరంతలు కొండంతలు చేయబడెనని ఢిల్లీవర్గములు గావించిన సూచనను వాకరుగారు తిరస్కరించి, రాష్ట్రములో నిజముగా దుర్భరస్థితి యేర్పడియుండెనని చెప్పెను.

శ్రీ వాత్స్యాయన ప్రసంగం

(1 వ పేజి తరువాయి)

కాని ఈ సమస్య హరిదాసుగారు సూచించినంత సులభమైనది కాదు. ఆహారధాన్యములను సేకరించుటలో కల యిబ్బందులను కొన్నిటిని పేర్కొనెదను. (1) ధాన్యమును పండించువారు అమ్ముట లేదు. పంటధాన్యం ఖరీదు పెరుగుటవల్లను, కొనుటకు వేరేదరులు కొరవడుటవల్లను, సరుకు నిలువచేసి, బాగా దేరముచేయుశక్తి సంపాదించుకొనియున్నారు. (2) నోట్లచెలామణి హెచ్చుటవల్ల రయితులు తాము పండించు ధాన్యమును యెక్కువగా వినియోగించుకొనుటకు తటస్థించుచున్నది. (3) తమకు కావలసిన ధాన్యమును చాలనెలలకు పూర్వమే నిలువజేసుకొనుట దేశములో సామాన్యమయినది. భారతదేశములో 550 లక్షలప్రజలు తలకు 1½ మణుగు దాచుచో 25 లక్షల టన్నులగో చేర్పడును. 40 కోట్లమంది రోజుకు ఒక చటాకుచొప్పున తిన ప్రారంభించువారోటు 80 లక్షలటన్నులగును.

అసలు సమస్య

దేశములో నున్న ఆహారపదార్థములను బాగుగా సేకరించు టెట్లను సమస్య యిప్పుడు మనల నెదుర్కొనుచున్నది. ప్రస్తుతం అవలంబించుచున్న పద్ధతి ప్రకారము ఎగుమతి చేయుటవలన యెంతధాన్యమున్నదను విషయమును రాష్ట్రీయులను, సంస్థానములను ప్రకటింపవలెను. ఈ పద్ధతినే ముందుగూడ అవలంబించి, ఆధాన్యమును సేకరించుటకు ఉత్తమమార్గముల నవలంబింపవలెనా? లేక వర్తకసంఘస్వామ్యుడు సూచించినట్లు ధాన్యమును సమకూర్చు బాధ్యత యంతయు కేంద్రప్రభుత్వమువారిదిగా నుండవలెనా? ఇది చాలా జాగ్రత్తగా విచారింపవలసిన విషయము. దీర్ఘవాయిదా ఆహారప్లానింగు కమిటీవారు ఈ విషయము నంతటిని విచారించి నివేదికపంపిరి. ఈ నివేదికను ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు. కేంద్రప్రభుత్వంవారికి ఆహారధాన్యముల సుత్తయుటయే సంతృప్తికరమును సమగ్రమునగు పద్ధతియని కమిటీవారు తెలిపిరి. కాని ఆ ధాన్యములను సేకరించుటకు ప్రత్యేకముగా కేంద్రప్రభుత్వంవారు ఏజంట్లను నియమించు పద్ధతి యిప్పుడు ఆచరణయోగ్యము కాదు వాఖ తలచిరి.

రవాణా సమస్య

రవాణా యిబ్బందులవల్ల యిదివరకు కొన్ని సమయములలో ఆహారధాన్యముల పరిస్థితికు ఆటంకములు కలిగెను. కాని అందువల్ల ఆహారస్థితి యెక్కువ అధ్వాన్నముకాలేదు. ఇందువిషయమై నేను ముఖ్యరవాణాకేంద్రములగు లాహోరు, కలకత్తా రైల్వే అధికారులతోను, ఢిల్లీయందలి యుద్ధరవాణాశాఖవారితోను సంప్రదించితిని రవాణాలు తక్కువకు రైల్వేశాఖనుల కొరతయే కారణమని యిప్పుడు మిలులరాష్ట్రములవారు వాదింపలేదు. నేను చెప్పుదలను. ఇదిగాక ధాన్యమును నిలువజేసుకొడ్డంగిని యిటీవల ఇండియా ప్రభుత్వవారు కరాచీలో నేర్పరిచిరి నావలలో పంపుటకు ఈ గిడ్డంగిలో 5 లక్షల టన్నులను నిలువచేయవచ్చును.

ఎగుమతులు

ఎగుమతుల విషయమున ఇండియా ప్రభుత్వంవారు చాలా జాగ్రత్తవహించుచున్నారు. ఆహారధాన్యముల ఎగుమతి దాదాపు ఆగిపోయెనని యిటీవల ప్రభుత్వంవారు గావించిన ప్రకటనవల్ల ఎక్కువ కొరగలదు. ఇకముందు యింకను విషయమై వాణిజ్యసంఘమువారు నిర్యాణ చేయుట కెట్టికారణము నుండదని ఆశించుచున్నాను. ప్రజలు ధాన్యము దాచుచున్నారు. విపరీతలాభములు పొందగోరుచున్నారు. ఈ అనర్థమును ప్రతిఘటించుటకు సంఘమువారు తమ పలుకుబడిని వినియోగింపవలెను. ఇట్టివారి యెడల దాక్షిణ్యం చూపరాదు.

దేశమునుచేయుటకు మంచిపద్ధతి నవలంబించినందుకు బొంబాయి ప్రభుత్వమువారు అభినందింపవలసి యున్నది.

చైనాకు కొత్త సప్లయి మార్గం

ఇండియా తూర్పుసరిహద్దులో కొత్తరోడు నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:—

ఇండియా తూర్పు సరిహద్దుండి చైనాకు ఒకకొత్త సప్లయిరోడు నిర్మింపబడుచున్నదని యిపుడు అధికారులు తెలియపరుస్తున్నారు. వెనుక మణిపూరురోడు తగూరు చేయుటలో పడినశ్రమకంటె యీ రోడు నిర్మించుటకు ఎక్కువకష్టము పడవలసియున్నది చైనీయులు భారతీయులు అనేకను నిర్జోజాతివారు కొండజాతులవారు అనేకులు అమెరికను ఇంజనీర్లు ఈ రోడు నిర్మాణ కార్యమును నిర్వహిస్తున్నారు.

రాష్ట్రీయ ఫుడ్ కౌన్సిలు సమావేశం

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

చెన్నపురి, సెప్టెంబరు 27:—

మద్రాసు ప్రభుత్వమువారి క్రింది ప్రకటనను గావించుచున్నారు:—

చెన్నరాష్ట్రీయ ఫుడ్ కౌన్సిలు సమావేశం సెప్టెంబరు 22 వ తేదీన మొదటిసారి సమావేశమైంది. గవర్నరు నాల్గవ సలహాదారుడు సదరు సంఘ అధ్యక్షుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆహారసమస్యలపై చర్చ జరిగింది విత్తనముల ఉత్పత్తి హెచ్చించటానికి పంపకం విషయం ఆలోచించారు. ఇప్పటి స్కీము 9 జిల్లాలకు వర్తిస్తుందని అధ్యక్షులు చెప్పారు. ప్రతి రెవెన్యూ ఫీర్కాకు ఒక విత్తనాల డిపో ఉండాలనీ, రాసులు, జొన్నలు కూడా ఇక్కడ ఉంచాలనీ సూచించబడినది. దేశభాగములలో ఈ విషయం ప్రచారం జరగటం మంచిదని కొందరు చెప్పారు.

ఇరిగేషను సౌకర్యాలు హెచ్చించాలనీ, గాలివానవల్ల గండ్లుపడిన చెరువుల మరమ్మతుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలెనని చెప్పగా ఈశాన వర్షపవనం ఆరంభం అయ్యేలోపున పి. డబ్ల్యు. డి. ఉద్యోగులీమరమ్మతులను జరిపిస్తారని అధ్యక్షులు చెప్పారు.

ఎరువులు

సరసమైన ధరలకు తగినంత రైతులకు ఎరువులభించేట్లు చూడాలని కోరగా ప్రభుత్వం ఇందుకై గైకొన్నచర్యలు ఏకరువు పెట్టారు. చేరుసెనగపిండి మిగిలిపోయినజిల్లాలనుంచి కావలసినజిల్లాలకు పంపటానికి ఒక ప్రాంతీయవిధానాన్ని ఏర్పరచామన్నారు. వ్యవసాయపరికరాలు చౌకధరలకు లభించజేసే విషయంకూడా చర్చించారు.

ఆహారపు వంపకం

ఒక రైతుకు పండినపంటను ప్రభుత్వం తీసుకుంటూన్న సందర్భంలో అతని అవసరానికే తర్వాత మిగల్చవచ్చునన్న విషయం సప్లయిలో సహకార సంస్థలసహాయంతో సరుకులరద్దు బియ్యానికి తగినపట్టు పట్టించటం ధరల నిర్ణయం మున్నగు విషయాలు చర్చించారు మిగులు జిల్లాలనుంచి లోటుజిల్లాలకు ఆహారధాన్యాలు చేరవేయించటానికి గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్లకు తోడుగా "మూవ్‌మెంటు ఆఫీసర్లను" కూడా ప్రభుత్వం నియమించారట.

రేషనింగ్

రేషనింగ్ విషయమై దేశభాషాపత్రికల ద్వారా హెచ్చు ప్రచారం జరిపించాలని సూచించారు. క్రయవిక్రయాలు, పంపకం ప్రభుత్వమే జరిపించాలనిశ్చయించి మద్రాసు శాఖపట్నములలో ఇప్పటికిప్రభుత్వమేదీన్ని నడుపుతున్నారనీ రేషనింగ్ అమలుపరచబడిన ఇతర పట్టణాలలో ఇబ్బందులేమైనట్లే ప్రభుత్వం ఆలోచిస్తూన్నారనీ పరిస్థితులనుబట్టి ఆధారపడే ఉద్యోగులకు నెల కొకసారి కొనటానికి అనుమతి ఇవ్వాలని సూచించగా, ప్రభుత్వం అవిషయమై ఆలోచిస్తున్నారనీ, స్టాకునుబట్టి దాని నిర్ణయం ఆధారపడివుంటుందనీ చెప్పారు పట్టణాలలోవుండే భూఖామందులకు బియ్యం సప్లయివిషయం గూడా ఆలోచించారు.

ఫుడ్‌కౌన్సిలు మరల అక్టోబరు 20-వ తేదీన మద్రాసులో జరుగును.

విడుదలైన ఖైదీలకు సహాయం

చెన్నపురి, సెప్టెంబరు 28:—

విడుదలైన ఖైదీలకు సహాయం చేయటానికి చెన్నరాష్ట్రీయ సంఘం సెంట్రల్ కమిటీవారు సర్ జార్జి బోగ్ గారికి నిన్న లేనాంపేట గోఖ్లేహాలులో తేనీటివిందు ఇచ్చారు. బోగ్ గారికి తెలుగులోనూ, తమిళంలోనూ సన్మానపత్రం సమర్పించారు. గోపతి నారాయణస్వామిశెట్టిగారు అధ్యక్షత వహించారు. ఈ సంస్థ విషయంలో చాలా శ్రద్ధ గనుపరుస్తూ ఉండేవారనీ, వారు మద్రాసు వదలి వెళ్లిపోవున్నారనీ అభాగ్యులను మరచిపోరనీ చెప్పారు.

సర్ జార్జిబోగుగారు ప్రొబేషనులో ఉండేవారి సందర్భంలో ఈ సంఘంవారు చేస్తున్న సేవ ప్రశంసనీయమనీ విడుదలైన ఖైదీలకు ఈ సంఘంద్వారా లాభంపొందేవారు తక్కువనీ అందువల్ల ప్రొబేషనర్ల విషయం శ్రద్ధవహిస్తే చాలుననీ ప్రొబేషనూస్టు రాష్ట్రమంతటా వర్తిస్తే చాలుననీ చెప్పారు.

క్రాను ఆప్పీలుకు అనుమతి

చంద్రగిరి తాలూకా వాస్తవ్యుడు రామవాసుశెట్టి అనునతనికి చంద్రగిరిజాయింటు మేజస్ట్రేటు భారతరక్షణ నిబంధనల క్రింద విధించిన రూ 25/- జరిమానా తక్కువని ప్రభుత్వమువారు మద్రాసు హైకోర్టుకు పంపిన అప్పీలును వ్యా॥ కప్పుస్వామయ్యరు గారు అనుమతించారు. వచ్చు డిసెంబరు 20 వ తేదీన లైసెన్సు లేకుండా 40 వస్త్రాల నిల్వం బండిపైన వేసి పంపుచుండెనని అభియోగము. న్యాయమూర్తి జరిమానా చాలదంటూ రూ 50/- లకు హెచ్చించారు.

WANTED

APPLICATIONS ARE INVITED from suitable candidates for the post of enumerators in Telugu Districts (Pay Rs. 80/- plus Rs. 11 dearness allowance per mensem) who are well conversant with Telugu for purposes of taking census of Indian evacuee in Telugu Districts; the applicants must have a good knowledge of English and experience of the various Districts in Burma. Applications from Burma evacuee are preferred. The post will last for nearly three months upto the third week of December 1943.

Applications in the usual form setting out their qualifications and experience together with copies of testimonials, if any, should reach the undersigned, on or before the 5th October 1943.

M. V. SITARAM,
Superintendent,
Evacuee Census Operations,
"Park view"
No. 171, Poonamalie High Road,
Vepery, - - Madras

స్థానిక వార్తలు

ఎగ్మూరు జగన్నాథ భక్తసభ

మద్రాసు, సెప్టెంబరు 28:—

పైసభ యాజమాన్యమున రేపు 29 వ తేదీ సాయం 5 గం. ఎగ్మూరు కార్పొరేషను పాఠశాలలో యీ క్రింది వారిచే సంగీత ప్రదర్శనము జరుపబడును. శ్రీ పాత్తూరు సుబ్రహ్మణ్య అయ్యరు (గాత్రం), రాజమాణిక్యపిళ్లై (ఫిడేలు), పి. సుబ్బయ్యర్ (మృదంగం), మదరాసు వేణునాయకరు (కంజీరా).

ఆంధ్రవిజ్ఞాన సమితి

ఉపసమితివారు 29వ తేదీ సాయంకాలం 6 గంటలకు విక్టోరియా పబ్లిక్ హాలునందు "నర్మదా పురుకుత్సీయ" మను నాటకమును ప్రదర్శింతురు. సర్ యస్. రాధాకృష్ణగారు అధ్యక్షత వహింతురు.

తిరుపతి గొడుగులు

తిరుపతి గొడుగులు రేపు 29 వ తేదీ సా॥ 5 గం. బయట్లేరి జార్జిబజారులో రాత్రియం తయు ఊరేగి మరుసటిరోజు మధ్యా॥ 3 గంటలకు ఏనుగగారని వాటి తిరుపతికి పెట్లును.

ఉద్యోగ నియామకాలు

శ్రీ ఎస్. వెంకటనర్సయ్య (డెప్యూటీ కలెక్టరు)కు రెండు నెలలు సెలవు ఇచ్చారు. శ్రీ డి కృష్ణమూర్తి నాయుడు కృష్ణాజిల్లా జాతీయ యుద్ధరంగ ప్రచారకులకు 21 రోజులు సెలవు ఇవ్వబడెను.

డబ్ల్యు. డబ్ల్యు. జార్జిసన్ (ఐ. సి. ఎస్.) గారు బార్టర్ గారు రిపైరు అయినందువల్ల జిల్లా సెషన్సు జడ్జిగా వ్యవహరిస్తారు.

సర్ జార్జి బోగ్ గారు అక్టోబరు ఆఖరు వారంలో కొచిన్ దివాను ఛార్జి తీసుకుంటారు. ఇప్పటి దివాన్ డిన్స్‌డేల్ గారు రెండు నెలలు సెలవుపై వెడుతున్నారు.

సర్ వి. మాకెట్‌గారికి సెలవు

మద్రాసు హైకోర్టు అక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి సర్ వి. మాకెట్ గారు అక్టోబరు 11 వ తేదీనుంచి 19 రోజులు సెలవుపై వెడుతున్నారు.

ఐ. సి. ఎస్. ఉద్యోగి ఆత్మహత్య

మద్రాసు సివిలియన్ సర్వీసుకు చెందిన షిరిలియరు (ఐ. సి. ఎస్.) అను ఉద్యోగి ఢిల్లీకి వెడుతూ నాగపూరులో రైలుపెట్టెలో వండి క్రింద పడి చనిపోయెను. ఇతనికి మతిస్థిరము లేదని తెలియుచున్నది.

బళ్లారి, అనంతపురం జిల్లాలక

ఆధిక్యత
చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ
సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని
అరవింద్
షర్టింగులు
ట్విల్లులు అన్నీ
మంచి వస్త్రములు కొనగలందులకు ఈ మార్కు గమనించండి
అరవింద్ మిల్సు లిమిటెడ్,
అహమ్మదాబాదు
AV. 4

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకుపేరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (రయా) తణుకు, తూ॥గో॥

నరసూస్ టాకీస్
ధరలు
ప్రేక్షకులకు
ప్రసన్నమైనవి
రుచిలోగాని ధరల అనుకూలతలోగాని యితరములు మిమ్ము తృప్తిపరచలేవు.
మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.
నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.

పండిత నారాయణదాసు వారి
ఆయుర్వేద నిలయములో
అన్నిఆయుర్వేద ఔషధములు దొరకును.
అన్నివ్యాధులకు చికిత్సచేయబడును
విజయవాడ

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

అమలాపురం

సెప్టెంబరు 25:—ఇచ్చట శ్రీ గణపతి వర్తక సమితివారు ఈ నెల 3 మొదలు 12 వరకు గణపతి నవరాత్ర మహోత్సవములు అతివైభవముగ జరిపిరి. ప్రఖ్యాత గాయకుల పాటకచ్చేరీలు, అన్నదానము జరుపబడెను.

తాళ్లరేవు

సెప్టెంబరు 26:—తాళ్ళరేవు గ్రామములో యీమాందారు శ్రీ కాశె లక్ష్మీకాంతమ్మగారు నెలరోజుల నుంచి జ్వరముతో, అవాగులకు రెండురోజుల కొక మాధ్రశేరు బియ్యం యిచ్చుచున్నారు.

బెజవాడ

సెప్టెంబరు 26:—రూటరు ఆఫీసులో పనిచేయుచున్న రామచంద్రన్ గారు లక్నో ట్రాన్సఫరు అయిన సందర్భమున బెజవాడ రూటరు ఆఫీసులో డాక్టరు తెన్నేటి చంద్రపతిరావుగారు మొదలగువారు అల్పాహారము విందు గావించిరి.

శ్రీకాకుళం

సెప్టెంబరు 26:—7 రోడ్డు సెంటరులో రేవ స్టాండర్డ్సుక్లాత్ దుకాణమును శ్రీ గెనీడి సూర్యారావునాయుడుగారు పెట్టిరి. కరదారీలోయున్న యీ దుకాణమున విరివిగా సేల్సు జరుగుచున్నది. దినమునకు యీ దుకాణములు 7, 8 వందల రూపాయల చొప్పున అమ్ముచున్నారు.

నిడుకొండ

సెప్టెంబరు 25:—స్థానిక కమ్యూనిస్టులు వైశ్యప్రముఖులైన నీరేళ్ల బాపయ్య 2 కాలిశెట్టి లక్ష్మయ్య 3 గుడివాడ వెంకటేశ్వర్లు 4. గంగిశెట్టి గురునాథం గారలతో కలసి బెంగాల్ ఆకలిబాధితుల సహాయార్థం నిడుకొండ గ్రామంలో రూ 100/- వసూలు చేసి మహిళా ఆత్మరక్షసమితి కేంద్రాలయం కలకత్తాకు పంపినారు.

అనకాపల్లి

సెప్టెంబరు 26:—ఇచ్చటి శ్రీ శారదా గ్రంథాలయముయొక్క ఆరవ వార్షికోత్సవము తే 3-10-43 దీ ఆదివారము రోజు శ్రీమాన్ డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, ఎమ్. ఏ. పి. హెచ్. డి. (లండను) బెజవాడ యస్. ఆర్. ఆర్. కాలేజీ ప్రిన్సిపల్ గారి అధ్యక్షతను జరుపబడును. శ్రీ ఉమర్ ఆలీషా కవిగారు యమ్. యల్. ఎ. (సెంట్రల్) శ్రీ మునిమాణిక్యం, కవికొండలవారు ఉపన్యాసకులుగా విచ్చేయుదురు.

శ్రీకాకుళం

సెప్టెంబరు 26:—స్థానిక పురపాలక సంఘము మున్సిపల్ కమిషనరు శ్రీ అల్లాడి శంకరయ్యగారిని చిత్తూరు బదిలీచేసినందు వారి స్థానే శ్రీ పి. నాగభూషణం అయ్యవారు గారు వచ్చి ఛార్జీ తీసుకొనిరి. శంకరయ్య పంతులుగారు 4 సంవత్సరములు యిచ్చట కమిషనరుగా యుండిరి. నిన్నటి దినమ మునిసిపల్ హైస్కూలు యం పాధ్యాయ సంఘమువారు శంకరయ్యగారికి వీడ్కోలునున్నా నాగభూషణంగారికి ఆహ్వానమునరిపిరి.

చోడవరం

సెప్టెంబరు 24 — పీరవిల్లి తాలూకా తహసీలుదారుగారైన శ్రీ వై. కృష్ణారావు నాయుడుగారు, వెంటనే మద్రాసు పబ్లిక్ రెవిన్యూ ఆఫీసరు ట్రయినింగు పొందవలసియు, ట్రయినింగు అనంతరం, విజయనగరం, రెవిన్యూ ఆఫీసరుగా ఛార్జీ తీసుకొనవలెననియు, తంతి ఆర్డరు వచ్చినందున, నిన్నను వీరు స్థానిక స్టేషనరీ షాపు నూనస్ట్రీటు గారికి చార్జీ ఇచ్చివేసి, యీ రోజు పుదయం వెళ్ళిపోయిరి.

తాడిపర్తి

సెప్టెంబరు 26:— శ్రీ బి॥ అప్పిరెడ్డిగారి మ్యూనిసిపల్ కమిషనరు నిన్నటిదినం ఈ పూరికి నూతనముగా రామ్నాడుజిల్లా కలెక్టరు ఆఫీసునుంచి వచ్చిన శ్రీ యన్. కన్నస్వామినాయుడుగారికి ఛార్జి అప్పజెప్పిరి శ్రీ అప్పిరెడ్డిగారు మరల బళ్ళారిజిల్లా పంచాయితీ ఆఫీసరుగా పోవుచున్నారు. మ్యూనిసిపల్ ఆఫీసువారు పాత కొత్త కమిషనరుగారవార్థము నిన్న మధ్యాహ్నం మున్సిపల్ ఆఫీసులో విందు గావించిరి.

వెరవలి

పత్తికొండ, సెప్టెంబరు 24:—

పత్తికొండ తాలూకా వెరవలి గ్రామమున చీడజనసహాయార్థమై ఒక కోళిఆపరేటివు స్టోర్సు వ్రాంభోత్సవము శ్రీ పత్తికొండ వనం శంకరశర్మగారి ఆధిపత్యముక్రింద జరుపబడెను. ప్రస్తుతం స్టోర్సుకువచ్చిన 48 బస్తాల బియ్యము 27 బస్తాలు బీదలకని 17 బస్తాలు స్టోర్సు మెంబర్లకని 6 బస్తాలు మజరా గ్రామాదుల ప్రజలకు పంచిపెట్టుటట్లు సంఘ సభ్యులు తీర్మానించిరి.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘం

గుంటూరులో ఎన్నికలు

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు, సెప్టెంబరు 25:—

గుంటూరు పట్టణ ఆంధ్రమహాసభ సాధారణ సభ్యుల సమావేశము నేటి సాయంత్రం సమావేశకర్తగారైన శ్రీ చుట్టి నరసింహ్వాచార్లుగారి అధ్యక్షతన గుంటూరు టౌన్ హాలులో సమావేశమయ్యెను.

శ్రీయుత చుట్టి నరసింహ్వాచార్లుగారిని అన్యతులుగను శ్రీయుత గుడివాడ పుల్లారావు శ్రీ డాక్టరు కెట్టె జెమ్సు పండిట్ గార్లను ఉపాధ్యక్షులుగను శ్రీ ఆనఘా త్రిపురసుందరరావుగారిని ప్రధానకార్యదర్శిగను శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారిని సహాయ కార్యదర్శులుగను శ్రీ లింగమల్లు కాశీ విశ్వనాథంగారిని కోశాధ్యక్షులుగాను యెన్నుకొనిరి. యీ క్రిందివారిని స్థాయిసంఘ సభ్యులుగా నెన్నుకొనిరి.

శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు శ్రీ మాడభూషి వేదాంత నరసింహాచార్లుగారు శ్రీ అర్వపల్లి వెంకట్రావుగారు శ్రీ పోలిశెట్టి ఆదినారాయణ గుప్తగారు శ్రీ పంగులూరి శేషతల్పశాయి గారు జనాబ్ మహమ్మద్ అబ్దుల్ సలాంసాహేబుగార్లను.

జిల్లా సంఘసభ్యులు

ఈ క్రిందివారు జిల్లా సంఘసభ్యులగ ఎన్నుకొనబడిరి:—

1. శ్రీ యద్దనపూడి పుల్లయ్యగారు, 2. శ్రీ అబ్దుల్ సలాం సాహేబుగారు, 3. శ్రీ గుడివాడ పుల్లారావు, 4. శ్రీ మాడభూషి వేదాంత నరసింహాచార్లుగారు, 5. అనఘా త్రిపురసుందరరావుగారు, 6. శ్రీ బొడ్డపల్లి సోమయాజులు, 7. శ్రీ పంగులూరి శేషతల్పశాయిగారు, 8. డా॥ రాచపూడి సుబ్బరావు 9. శ్రీ సోకుల రాములుగారు, 10. శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త, 11 శ్రీ అర్వపల్లి వెంకట్రావు.

గుంటూరుతాలూకా ఆంధ్రమహాసభ

గుంటూరు తాలూకా ఆంధ్రమహాసభ సాధారణసభ్యుల సమావేశము నేటి సాయంత్రం సమావేశకర్తయైన శ్రీయుత పిన్నమనేని సూర్యయ్యచౌదరిగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. ఈ క్రిందివారు కార్యనిర్వాహకవర్గమునకు ఎన్నుకొబడ్డారు. 14గ్రామములనుండి ప్రతినిధులు ఈ సమావేశమునకు హాజరైరి.

శ్రీ పాటిబండ్ల సీతారామయ్య చౌదరిగారు – అధ్యక్షులు.

శ్రీ చేబ్రోలు రామస్వామి చౌదరి, శ్రీ దంటు రాఘవయ్య – ఉపాధ్యక్షులు.

శ్రీ చెరుకూరి సూర్యనారాయణచౌదరి– కోశాధిపతి.

శ్రీ మేడూరి నాగేశ్వరరావు – ప్రధాన కార్యదర్శి.

శ్రీ బగడిపాటి కోటేశ్వరరావుచౌదరి – సహాయ కార్యదర్శి.

నిశ్శంకరరావు రత్తయ్య, ఉయ్యూరి రత్తయ్య, వణుకూరు కోటిరెడ్డి, పాటిబండ్ల శివలింగయ్య, పిన్నమనేని సూరయ్యచౌదరి, కొంగం పుల్లారెడ్డి, అంబడిపూడి సత్యనారాయణగార్లతో కూడిన కార్యనిర్వాహక సంఘము ఎన్నుకొబడ్డారు.

మరి 12 మంది జిల్లాసంఘసభ్యులగా ఎన్నుకొబడ్డారు.

బిలాసపూరు ఆంధ్ర సమాజం

బిలాసపూరు, సెప్టెంబరు 20:—

నిన్న సాయంకాలము స్థానిక బి. ఎన్. రైల్వే యిండియన్ యిన్‌స్టిట్యూటునందు ఇచ్చటి ఆంధ్రసమాజపు బాధ్యతులయిన శ్రీ సి. ఎమ్. సురేంద్రరావుగారు నాయకత్వమున బదిలీఅయిన సందర్భములో ఘనమగు వీడ్కోలువిందు యొసంగబడెను. నాగపభ శ్రీ ఎమ్. వి. కొండలరావు, డెప్యూటీ హెడ్ కంట్రోలరుగారు అధ్యక్షులుగా నుండిరి.

విడ్కోలుపత్రం సమర్పింపబడిన పిమ్మట సమాజపు అధ్యక్షస్థానమునకు ప్రస్తుతఉపాధ్యక్షులైన శ్రీ పాన్నాడి సూర్యనారాయణ శానిటరీ యిన్‌స్పెక్టరుగారిని సభ్యులు ఏకగ్రీవముగ ఎన్నుకొనిరి. శ్రీ ఎమ్. వి. కొండలరావుగారు ఉపాధ్యక్షుపదవికి శ్రీ ఎన్ భాస్కరరావుగారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనబడిరి. అనంతరము ఫలహారములు టీ యొసంగబడెను.

తేనీటివిందైన తర్వాత కార్యదర్శి రామమూర్తిగారు రాయలసీమకరువు నివారణార్థమై సహాయము చేయుడని విన్నపము చేసిరి. వెంటనేసభలో కొంతధనము వసూలుచేయబడెను.

అనకాపల్లినుండి బెల్లము రవాణా

అనకాపల్లి, సెప్టెంబరు 26:—

మధ్యరాష్ట్రీయులకు బెరారుకు రెండు వేలబస్తాల బెల్లము ఇచ్చట నుండి రవాణా చేయుటకు మద్రాసు ప్రభుత్వమువారు అర్డరు గావించిరి గాని యింతవరకు రవాణాకు పెర్మిట్లు యిప్పించుటగాని యింకా నిలవవుండే సరుకును అర్డరు చేయుటగాని జరుపబడలేదు.

గంజాంజిల్లాలో కరువు

ఉచితభోజనశాలలను ఏర్పరుచవలసిన అవసరము

జిల్లా కలెక్టరుగారి విజ్ఞప్తి

(మా విలేఖరులవద్దనుండి)

బరంపురము, సెప్టెంబరు 24:—

గంజాంజిల్లా కలెక్టరు యస్. యం హోసానుగారి క్రింది విజ్ఞప్తి గావించుచున్నారు:—

"గంజాంజిల్లా వర్తక వాణిజ్యానికిగాని, పాడిపంటలకుగాని ఎప్పుడూ ఏ జిల్లాకు తీసిపోలేదు. కాని ప్రస్తుతంకథ అడ్డంతిరిగింది. ప్రకృతి మన జిల్లామీదకూడా చిరకన్న దాల్చింది. గతసంవత్సరం సంభవించిన తుఫానుకు పంటలు చాలాభాగం పాడైపోయాయి. కాగా యీ కరువుకు ఆ తుఫాను కొంత సాయపడింది. చేతికి చిక్కివస్తుందనుకొన్న పంటలన్నీ విపరీతంగా పెరిగిపోయింది ధాన్యం నిలవదారుల మూలంగా.

నేను జిల్లాఅంతటా సంచారంచేసి ఖోనా పేవత ఎలా తాండవిస్తోందో స్వయంగా కూచాను. ఖోమదేవత నన్నప్పరూపంలో, యెముకల గూడువలె తిరుగుతోందని అంటే అతిశయోక్తి ఎంతమాత్రంకాదు. ముఖ్యంగా తీరప్రాంత గ్రామీయులు వేలకు వే 'అన్నమో రామచంద్రా' అని అల్లాడుతున్నారు. వారి ఆహారము గడ్డి, వేళ్లు, గుంపలు, యింకా అంతకంటే హీనమేమో కూడా.

కాయకష్టంచేసి ఆహారబలంమీద బ్రతికే కూలీనాలి జాతివారు యిప్పుడు తిండికి నోచక అస్థిపంజరములై విక్రయకారంతో తిరుగుతూ, ఎండుటాకువలె రాలిపోవుచున్నారు. బరంపురం ఛత్రపురం తాలూకాలలో కరువు కారణంగా అనేకమంది చనిపోతున్నారు ఖోనానికి తోడు యీ ప్రాంతాలలో మలేరియా అంటువ్యాధి కూడ తీరప్రాంతగ్రామాలలో ప్రారంభమై పట్టణాలలోకిన్ని ఎగబ్రాకింది. కొద్దిరోజుల కితంవరకు మలేరియా తీవ్రరూపంలో బరంపురాన్ని ఆవహించి ఎంతో మందిని తన పొట్ట పెట్టుకున్నది.

ఈ దురవస్థను, దుస్థితిని మనం అరికట్టాలి. ఖోమదేవత మృత్యుముఖంనుండి అనేకవేలమందిని మనం రక్షించాలి. ఈ క్లిష్ట పరిస్థితులు యింకెంతకాలం వుంటాయో మనం సరియైన గడువు చెప్పలేము గాని మరో మూడుమాసములవరకు అనగా వచ్చే పంటవరకు కొన్నివేలమందికి ధర్మంగా తిండిపెట్టి ప్రాణాలు నిలబెట్టాలి. ఇందనిమిత్తమై ఉచిత భోజనశాలలు యీ జిల్లాయందు బరంపురం, ఛత్రపురం వగైరా తాలూకాలలో ఏర్పాటు చేయడమైనది కాని యివి నిర్విఘ్నంగా క్రమమార్గంలో సాగాలంటే ఒక నిర్మాణపద్ధతి కావాలి. అందుకోసం జిల్లా ఫ్రీ కిచెన్ కమిటీ అనేది స్థాపించబడినది. దానికి నేను ప్రెసిడెంటుగా నియమించబడ్డాను. ఉచితభోజనశాలలు చాలాస్థలాల్లో స్థాపించి అంగహీనులకు, దిక్కులేనివారికి, దురవస్థల పాలయిన వారికి కడుపునిండా ఒకపూట తిండిపెట్టడమే యీకమిటీ ఆశయము.

ఒక మూడు మాసములకాలము పై ప్రకారము చేయాలంటే మా అంచనా ప్రకారం ఒక లక్షరూపాయిలకు తక్కువ లేకుండా కావాలి.

గంజాం జిల్లా వాసులందరును, బరిసా లోనివారే గాక ఇండియాలోని యితరప్రదేశము గంజాం ఖోమనివారణకు సహాయపడవలసిందిగా నేను విజ్ఞప్తి చేయుచున్నాను.

అనకావల్లి మ్యూనిసిపల్ ఛైర్మన్ గారిపై విశ్వాసరాహిత్యతీర్మానము

అనకాపల్లి, సెప్టెంబరు 25.—

ఈ పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ సత్తి నాని బ్రహ్మాండనాయకులు పాత్రుడుగారిపై అవిశ్వాసతీర్మానము నుపపాదించ కున్నట్టుగా కొందరు కౌన్సిలర్లు యిచ్చిన నోటీసుపై చర్చకొరకు నేడు పురపాలక సంఘ సభ్యుల సమావేశము నేర్పాటు చేయబడెను. విశాఖపట్నము రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారు అధ్యక్షత వహించి, సభ జరిపించిరి. శ్రీ పాత్రుడుగారున్నూ 15 మంది సభ్యులున్నూ హాజరయిరి. శ్రీ పాత్రుడుగారి పరిపాలనలో గల లోపములను పేర్కొని బుచ్చుచు కొందరు సభ్యులు మాటలాడిరి. పిమ్మట విశ్వాసరాహిత్య తీర్మానము ఆమోదించిరి.

బెజవాడ పరిస్థితులు

బెజవాడ, సెప్టెంబరు 26:—

ఈ మధ్యను గవర్నమెంటువారు పెట్టిన ఆర్డినెన్సు మూలముగా ఏదో జరుగునని వర్తకుల బట్టలధరలు కొద్దిగా తగ్గించిరి. కాని ఇప్పుడు ఆ తగ్గుదలను తిరిగి హెచ్చించిరి అదిగాక దుకాణములలో వున్న సరుకు ఇప్పుడు కనుపడుటలేదు. దుకాణములో కొన్నికొన్ని ఖాళీలుగానే కనుపడుచున్నవి. స్టాండర్డ్సుక్లాత్సువచ్చి ఆరుశాంటర్లకు అమ్ముచున్నారు. ఇతరవస్త్రములకు ధరలు యెక్కువగా యున్నవి ఇప్పుడు బొగ్గుకు కిలుకుకూడా మూడువాల్లు రెట్లు ధరలు పెంచిరి. ఇంగ్లు యెక్కడ అడ్డలకు దొరుకుటయేలేదు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 28:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు పోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం పెషిరాపట్నం ఆఫీసురకం	
,, ,, ,,	81-0-0 82-0-0
,, బజారుధర ,,	83-0-0 84-0-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాపులేదు
ఎక్స్ పెల్లర్	72-8-0
పెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	16-6-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు బర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-బరకం	210-0-0

పక్కర

కాన్పూరు	43-15-3 46-5

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 28 —	1-0 గం
పవరను 1-కి (బోరు ధర)	53.12
పవరను 1-కి (చిల్లర ధర)	54-0 0
పెట్లా బంగారు (తులం)	76 8
గోల్డు మూసా తు 1-కి	75-12-0
సీమవెండి తులము 100-కి (రెడి)	121-12
కండి తులం 1-కి	1-4-0

లోహపు మార్కెటు

మదరాసు, సెప్టెంబరు 28:—

ఇనుము కమ్మిచీలలు "1" పౌను 1-కి	రూ 2-0-0,
"2" పౌను 1-కి	1-12 0
"3 నుండి 6" పౌను 1కి	రూ 1-4-0.
ఇనుము చట్టం చీలలు 20,	5-8-0 18, 6-0-0
16 బి. డబ్ల్యూ. జి. పౌను 1 కి	5-8-0.
ఇనుము కొయ్య మరచీలలు షిలింగ 1 కి	రూ 5-8-0.
చేతిపంపులు నెం. 2.	రూ 28-0-0
గొట్టపుతూలుపంపులు 1¼" 1½"	రూ 12-0-0
కరొయిల ఇత్తడిమూతలు ½"	రూ 2-8-0
¾"	రూ 3-8-0.
ఉక్కు చదరపు రేకులు హండ్రెడ్ వెయిటు	రూ 70-0-0
ఎం. ఎస్. రౌండు రేకులు ¼"	రూ 45
3/8"	రూ 40.
½"	రూ 40.
ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట	రూ 60 నుండి 72.
మలాము రేకు 26 బి. 100 డబ్ల్యు. జి.	24
బి. 80 డబ్ల్యు. జి.	22
బి. డబ్ల్యు. జి	రూ 80.
మలాము తీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు	రూ 250 నుండి 450.
యం. యస్. అడ్డగడియములు మరల ½"	3/8" ¼" రూ 3. రూ 1. రూ 1.
ఇత్తడి గుండ్రనికడ్డీలు ¼"	నుండి 1" రూ 3-12-0
యల్. బి. గుండ్రని రాగికడ్డీలు ¼"	నుండి 1" పౌ 1 కి రూ 4-8-0.
తీగెలు 3/16" నుండి ½"	రూ 180 నుండి 150.

ఆలమూరు సహకారభూమి తణఖాబాంకి వార్షికసభ

ఆలమూరు, సెప్టెంబరు 27:—

ఆలమూరు సహకార భూమితణఖా బాంకి 16వ వార్షిక సభ ఆలమూరులో రూరలు బాంకిహాలులో నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతకింద జరిగింది. 200 మంది సభ్యులు సభకు వచ్చారు.

ఈబాంకిని స్థాపించిన ఎస్. కామేశ్వరరావుగారి అకాలమరణమునకు సంతాపమును వెల్లడిస్తూ సభవారు ఒకతీర్మానమును చేశారు. ఆర్డిస్టు బాంకిసభ్యులలో ఒకడైన శుశరపూడి వీరాస్వామి నాయుడుగారు కామేశ్వరరావుగారి నూనెరంగుల పటమును చిత్రించారు. దీనికి సభవారు 100 రూపాయిలను శాంక్షనుచేశారు.

బాంకికి 5000 రూ॥లు లాభం వచ్చింది. ఆడిటరులు తమ రిపోర్టులో వ్రాసినందుకు 100 కి 5 రూపాయిలవంతు సభ్యులకు లాభమును పంచిపెట్టవలెనని సభవారు తీర్మానించారు. రిజర్వుఫండు మొత్తం 39000. వాటాల మూలధనం 50000 మొత్తం వ్యాపారం 7 లక్షలు. సిబ్బంది మొదలైన ఖర్చుల నిమిత్తం 7000 రూపాయలను శాంక్షనుచేశారు. డైరెక్టరులబోర్డులో సభ్యులనుగా 9 మందిని సభవారు యేకగ్రీవముగా యెన్నుకున్నారు. వీరు యిటుపైని మూడేళ్లవరకున్ను యీ బోర్డులో సభ్యులుగా వుంటారు. మదరాసు సెంట్రలు భూమితణఖా బాంకిలో ఆలమూరు బాంకి ప్రతినిధిగా నరసింహదేవర సత్యనారాయణగారిని యెన్నుకున్నారు.

అటు తరువాత డైరెక్టరులబోర్డు కొత్త సభ్యుల సభ జరిగింది. బోర్డుకు నరసింహదేవర సత్యనారాయణగారిని అధ్యక్షునిగాను రొమ్మా బుచ్చయ్యగారిని ఉపాధ్యక్షునిగాను ఎడ్లాల దొరయ్యగారిని కోశాధికారిగాను యెన్నుకొన్నారు.

నరసారావుపేటలో స్టాండర్డ్సుక్లాతు విక్రయము

నరసారావుపేట, సెప్టెంబరు 26:—

ఈ పట్టణమున ముస్సురు వర్తకులకు స్టాండర్డ్సుక్లాతు విక్రయమునకు యేజన్సీలు యివ్వబడినవి. షుమారు పక్షముదినముల నుండియు పదరు వస్త్రములు విరివిగా అమ్ముడుపడుచున్నవి.

R.
మద్రాసులో లేనిమనిషికి
రేషను తీసుకోవద్దు

సర్వీసు
గడియారాలు
నల్లని రేడియం డయల్, స్విస్ లివర్ మూమెంట్ గల క్రొత్తస్టాకు యిప్పుడే వచ్చినది.
ఒక్కొక్కటి రూ. 40 & 55.
రెండు సంవత్సరాలు వ్రాతపూర్వకంగా గ్యారంటీ యివ్వబడును.
Orr & Sons Ltd
MADRAS, OOTACAMUND.
POST BOX No. 317 MADRAS

దగ్గు
పడిశములను
అశ్రద్ధ చేయవలదు.
సిరోలిన్
రోచ్!
పుచ్చుకొనుడు.
సీసా రూ 3-12-0. చోప్పున అన్ని వాపులలో దొరకును.

పేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0
మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- ముందే పంపితే రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమందెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

పునర్యౌవనం పొందేదెట్లా?
రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు సన్నాళ్లు నిద్రహాం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే గొప్పఫలం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌభాగ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు 4(2-79)
పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధము పంపబడును.
అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.
Get Back the Happy Days OF YOUTH IN 7 DAYS BY FORCE OF REJUVINE COURSE
స్టాకిస్టులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.

గర్భాశయవ్యాధులకు
సీతా
పేరుపొందినవసాయనము
ఏజంట్లు
తటవర్తి వెంకటరత్నం బ్రదర్సు, భీమవరం.

హింద్

మేలు రకం సైకిళ్లలకెల్ల మిక్కిలి తక్కువ ఖరీదైనది





నేడు ఇండియాలో దొరకు మేలు రకం సైకిళ్లల వెల్ల హింద్ మిక్కిలి జోకమైనదని యీ మధ్య జరిగిన సైకిళ్ల ధరల విచారణలో తేలినది. దాని మాదిరి విదేశపు సైకిళ్ల కంటె దాని ఖరీదు 100కి 33 తక్కువ. హింద్ సైకిళ్లు ప్రభుత్వం వారిచే బాగుగా పరిక్షింపబడి ఆమోదింపబడినవి. మిలిటరీ, తదితర ప్రభుత్వ శాఖలలో యీ సైకిళ్లు వేంకొలదిగా వాడబడుచున్నవి.

HIND CYCLES LIMITED BOMBAY

K206

మీ హింద్ సైకిలును నేడే కొండబ్బులుబాబుం చేసుకొనుడి

హింద్ సైకిళ్లు లిమిటెడ్

మద్రాసింగ్: మేజరుడు: నిర్లా బ్రదర్సు. రిమిటెడ్

ప్యాకెట్ 250. ఛార్జీ. బొంబాయి.

మద్రాసు ఫ్రెడిజెర్ సొల్యేజంట్లు:—డిలక్సు ట్రేడింగ్ కంపెనీ, 6 పుంతుదాసు చెట్టిస్ట్రీట్, మద్రాసు; 44 ఆల్లిరాజు స్ట్రీట్, తిరుచునాపల్లి.

నవయౌవనము

శీర్యవృద్ధి! ఎ. పి. యాకుతి శ్రేష్ఠమైన మరుగు. లేజస్వంతమైన పుంసత్వమును నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వమును చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవితముయొక్క ఆనందమును కలుగజేయును. వెల సీసా రు. 10/- మద్రమంబరీఫార్సీ, 184, సైనాలబారు, మద్రాసు బెజవాడ:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కు-రోడ్డు. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్-రోడ్డు. పాలకొల్లు:—దాంబే ట్రేడింగు కంపెని.

ఆటో దిల్ బహార్

(రిజిస్టర్డు)

మనోహరమైన యీ సెంటునే యెప్పుడూ వాడండి

మీ చేతి రుమాలు మీద కొన్ని చుక్కలు వేసుకుంటే నలభై ఎనిమిది గంటలు తిర్వాత కూడా సువాసన స్వచ్ఛంగానే యుండును. చిన్న చిన్న సీసాలలో పట్టెడ వివిధ రకముల పువ్వుల సారమిది.

వెరివాసన వుండదు. మధురంగా, సూక్ష్మంగా నుండును. యిప్పుడే ఒక సీసా కొనండి దాని పరిమళాన్ని మళ్లీ వదల్లేరు. రు 0-2-0 బిళ్లలను పంపి శాంపిలును తెప్పించుకుని వాడి చూడండి. వివిధ సైజులలో అమ్మబడును. No. D

అంగ్లో ఇండియన్ డ్రగ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు



అన్నిచోట్ల దొరకును.

తీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

మదరాసు రేడియో

(29-9-1943 బుధవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 మ. 1-0 నుండి 1-30 ఈమని సరస్వతి (వీణ) 1-40 రికార్డులు. 2-10 వి. సుబ్బులక్ష్మి. 2-30 పారపల్లి సత్యనారాయణ. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 స్త్రీలకై ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 వి. చిన్నస్వామి (నాగస్వరం) 6-15 రికార్డులు. 7-0 యు ద్ధ సహాయ్యయత్నము (తమిళము) 7-10 వి. సుబ్బులక్ష్మి 8-0 వి. చిన్నస్వామి (నాగస్వరం) 8-45 శ్రీశైలం (తెలుగునాటిక) 9-0 రికార్డులు. 10-0 నుండి 10-30 పారుపల్లి సత్యనారాయణ.

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.78 మీ.) సా. 4-30 నుండి 5-30; 5-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 వి. సుబ్బులక్ష్మి. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(60.98 మీ.) రా. 9-30 రికార్డులు 9-45 నుండి 10-30 ముగింపు.

* * *

(30-9-1943 గురువారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 మ. 1-0 నుండి 1-30 టి. యస్. తాతాచార్ (ఫిడేలు) 1-40 రికార్డులు. 2-10 యు. వి. వెంకటకృష్ణన్. 2-30 రాజవైద్యనాథన్. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 రాజగోపాలయ్యరు. 5-0 రికార్డులు. 5-30 యు. వి. వెంకటకృష్ణన్. 6-15 రికార్డులు. 7-0 తమిళ ప్రసంగం. 7-45 కొత్తనీరు, మనభాషలు, టి. వెంకటరత్నంగారిచే తెలుగుప్రసంగం. 8-0 యస్. రామసుందరం. 9-45 వ్యాయామక్రీడలు 10-0 నుండి 10-30 రాజం వైద్యనాథన్.

(60.98 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 3-5 తెలుగులో వార్తలు.

(48.78 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-10 వరకు మదరాసు 1 లో వలె 7-10 గ్రామీయులకై ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(60.98 మీ) రా. 9-30 రికార్డులు 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

పార్కర్ ఫౌంటెన్ కలం ఉచితం.

రోజ్ పైన్ (టానిక్) నరాలకు బలము తెచ్చు శ్రేష్ఠమైన టానిక్. స్వల్పకాలంలోనే 5 నుంచి 10 పౌండ్లవరకు తూకం హెచ్చింపును. మీ ఆరోగ్యం 100 కి నూరు పాళ్లు వృద్ధిపొందును. వెల సీసా 1-కి రు. 3-8-0 పోస్టేజి ఉచితం. మీకు జీవశక్తి, జ్ఞాపకశక్తి శరీరబలము తగ్గినవో నిరాశ చెందవద్దు. ఇదిదేనుంచి తరణము. "రోజ్ పైన్" అందరికి తెలిసేటట్లు చేయుటకు, ప్రతి పట్టణంలోను మందుగా కొన్నవారిలో కొందరికి ఒక "పార్కర్" ఫౌంటెన్ కలము యివ్వబడును. మీరు "పార్కర్" ఫౌంటెన్ కలం ఉచితంగా పొందాలనుకుంటే "రోజ్ పైన్" ఔషధానికి ఆర్డరును నేడే పంపుకొనండి కంపెనీ నిబంధనల ననుసరించి మీకీ బహుమతిని పంపుదుము. జీవితంలో యిట్లాంటి అవకాశం కలగటం అరుదు. ఆర్డర్లు ఇంగ్లీషులోనే పంపుకొనుడు. 10 (2.79)

THE MANCHANDAY & CO.,
Ferozepore City (N. I.)

మరా:-వి. పి. పార్సిలు తీసుకునే ముందు పార్సిలు మీద "మొదటి కొనుగోలుదారు" "FIRST PURCHASER") అను రిమార్కు చూచుకొనుడు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. కె. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

కలకత్తాలో ఊరేగింపు

విద్యార్థుల అరెస్టులు

కలకత్తా, సెప్టెంబరు 27:—

నేడు మధ్యాహ్నం కలకత్తాలో ఒక ఊరేగింపు జరిగింది. దానికి ప్రధాననాయకులుగా వున్న ముగురువిద్యార్థులను పోలీసువారు అరెస్టుచేశారు.

సరిహద్దు రాష్ట్రంలో రాజకీయఖైదీల విడుదల

పెషావరు, సెప్టెంబరు 27.—

ఈ వారం విశేషములు సరిహద్దు రాష్ట్రం దేశపాలన మంత్రి సర్దారు సమీజానుగారిని కొన్ని ప్రశ్నలడిగారు. సమీజానుగారిలాగు జవాబు చెప్పారు.

హరిపూరు సెంట్రలు జయిలులో వున్న రాజకీయ ఖైదీలలో యిప్పటివరకు 1000 మందిని వదిలేశారు. తక్కిన జయిళ్లలో వున్నవారిని కూడా వదిలేస్తారు. పెషావరు సెంట్రలుజయిలులో యిప్పుడు 125 మంది రాజకీయఖైదీలు వున్నారు. ముందుగా వీరిని విడుదలచేతురు. అని మంత్రి చెప్పాడు.

భానూ అబ్దులుగఫూరుభానుగారు త్వరలో హరిపూరుజయిలు స్పెషలులోనుండి కలకబంగళాలోకి మారుస్తారనిన్నీ యిందు మిత్రం తాను రేపు హరిపూరు వెడతానన్నీ కూడా యీ మంత్రి చెప్పాడు.

ఆర్థికమంత్రి సర్దారు నిహతీరీగారు రిదివరకే అబోటాబాదు వెళ్లారు.

విడుదల వత్తిడి అరెస్టు

సూరతు, సెప్టెంబరు 27:—

జగత్ రామదాసుగారిని యెట్టి మరణశిక్షకుండా ఈనెల 18 వ తేదీని ఎరవాడ జైలునుంచి వదిలేశారు అటు తరువాత దాసుగారు సూరతులో గ్రామాపురంలో ఒక సభలో మాట్లాడారు. అందుకు దబేగారిని బల్లీ దేశ. చట్టం 5/4 సెక్షనుకింద పోలీసువారు అరెస్టుచేశారు.

ముద్దాయి నిర్దోషియని తీర్పు

సూరతు, సెప్టెంబరు 27:—

భాతూర్భాయి మనిభాయి దేశాయిగారు అరెస్టయినారు. వీరిమీద తేబడినకేసు విచారణ యీ వారం జిల్లా మేజస్ట్రేటు కోర్టులో జరిగింది. ముద్దాయినిర్దోషిఅని జూరరు అందరున్ను ఏకగ్రీవంగా తీర్పు చెప్పారు మేజస్ట్రేటు నేడు తీర్పు చెప్పలేదు.

వెరోలుమీద విడుదల

పెషావరు, సెప్టెంబరు 27:—

సరిహద్దురాష్ట్రం అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ పక్షనాయకుడైన జమనాదాసుగారిని పెరోలుమీద 15 రోజుల గడువుతో వదిలేశారు

సూరతు బాంబుకేసు

సూరతు, సెప్టెంబరు 27:—

సూరతు బాంబుకేసును విచారణనిమిత్తం మేజస్ట్రేటు సెషన్సుకోర్టుకు పంపారు. వీరిలో ముద్దాయిలుగా వున్న బంగులాలు, జగజీవన్ దాస్లను జామీనుమీద వదలవలెనని వారి న్యాయవాదులు సెషన్సుజడ్జీని కోరారు. వారికోరికను సెషన్సుజడ్జి ఎం. సి షాగారు నిరాకరించారు.

నివానికేసులో జూరీనిర్ణయం

బెంగాలు, సెప్టెంబరు 27:—

బెల్లాంజిల్లాలో నివానిలో 1942 ఆగస్టు 17 వ తేదీని కొందరు పోస్టాఫీసు సెటిలిపెట్టెలు, గౌరవ మేజస్ట్రేటుకోర్టు, బురిజిస్ట్రారు కచేరీ మొదలైనవాటిని తగలబెట్టారు. పోలీసువారు 37 మందిమీద కేసు చేశారు. బెల్లాంలో అడిషనల్ సెషన్సు జడ్జి పుడ్కరీగారి కోర్టులో యీనెల 25 వ తేదీ విచారణలో జరిగింది. ముద్దాయిలందరూ కూడ నిర్దోషులే అని జ్యూరరులు తీర్పు చెప్పారు. అక్టోబరు నెల 4 వ తేదీని జడ్జి తీర్పు చెబుతాడు.

నివానీలో యీ దుష్కృత్యం జరిగిన తరువాత బొంబాయిప్రభుత్వంవారు గ్రామానికి లక్షరూపాయిలు సమష్టి జుర్మానా వేశారు.

సూరతు, సెప్టెంబరు 27:—

భగవాంజీనిబాబాయి నాయకుగారు బల్లా మేజస్ట్రేటుకోర్టులో హాజరు కావాలని మేజస్ట్రేటు చేసిన వుత్తరువును నాయకుగారు వుల్లంఘించారని పోలీసువారు నాయకుగారిని 1943 ఫిబ్రవరిలో అరెస్టుచేశారు. యీ కేసు విచారణ యీవారం సూరతు సెషన్సు జడ్జి ఎన్. సి. షా గారి కోర్టులో జరిగింది.

డి. ర. చట్టం వార్షి 6 వ నిబంధన ప్రకారం తమకుగల అధికారమును జిల్లా మేజస్ట్రేటులకు వశపరుస్తూ 1943 జూలై నెలలో రాష్ట్రీయ ప్రభుత్వంవారు ఒక ప్రకటన చేశారు గనుక 1943 ఫిబ్రవరిలో జిల్లా మేజస్ట్రేటు యీ వుత్తరువును చేయడానికి అతనికి అధికారంలేదు అని ముద్దాయి న్యాయవాది వాదించాడు. ముద్దాయి నిర్దోషి అని జూరరులు యేకగ్రీవంగా తీర్పుచెప్పారు. జడ్జీకూడా జూరరులతోనే యేకీభవించారు.

గాంధిజయంతి

నగరంలో సభల నిషేధం

మద్రాసు, సెప్టెంబరు 28:—

అక్టోబరు 1 వ తేదీనుంచి 10 వ తేదీవరకు మద్రాసులో గాంధీజయంతి సందర్భమున యెట్టి ఊరేగింపులు, సభలు జరుపరాదని మద్రాసు పోలీసు కమిషనరు నిషేధపుటుత్తర్వును జారీచేశాడు.

లక్షరూపాయలవిరాళం

నిరాధారులైన బిడ్డలకు శరణాలయం

బంకుర, సెప్టెం 27:—

నిరాధారులైన బిడ్డల నిమిత్తం ఒక శరణాలయమును యేర్పరచేందుకు భారత మహిళాసంఘం వారొక స్కీమును సిద్ధపరచారు. ఈ స్కీముప్రకారం యీశరణాలయము నేర్పరిచేందుకు తాను లక్షరూపాయలను విరాళంగా యిచ్చానని సత్యనారాయణ బగోరియాగారు ప్రకటించారు. బంకురాలో వర్తకులందరూ కూడా ధనము నియ్యవలెనని కోరుతూ అటుపిమ్మట శ్రీమతి విజయలక్ష్మి పండితుగారు ఒక విజ్ఞప్తిని చేశారు. సత్యనారాయణ బగోరియాగారిచ్చిన భూరివిరాళమును భారత మహిళా సంఘం పక్షమున తాను స్వీకరించానని దీనిని పరిపాలించుటకు ఒక ట్రస్టుసంఘమును యేర్పరుస్తానన్నీ కూడా శ్రీమతి విజయలక్ష్మిగారు ప్రకటించారు. బంకురాజిల్లాలో ప్రజలకు ఆహారపదార్థాలను సమకూర్చేందుకు తాను ధనము నిస్తానని బంకురా వర్తకులు శ్రీమతి విజయ లక్ష్మిగారికి తెలియజేశారు.

అమృతసరు సంఘం తీర్మానం

అమృతసరు, సెప్టెంబరు 27:—

బెంగాలు రాష్ట్రమందంతటా కూడా క్షామంవుంది అని ప్రభుత్వంవారు వెంటనే ప్రకటించవలెను. కరువు స్మృతిననుసరించి చేయవలసిన యేర్పాటులు నన్నిటిని యీ రాష్ట్రంలో ప్రభుత్వంవారు వెంటనే చెయ్యవలెను అనే తీర్మానమును యీవారం ఒక్కడ జరిగిన అమృతసరు హిందూమహాసభ కార్యసంఘ సమావేశంలో ఆసంఘంవారు ఆమోదించారు.

తప్పు కేంద్రప్రభుత్వందే

ఎమెరీ ఆరోపణపై సింధు ప్రధాని విమర్శ

కరాచి, సెప్టెంబరు 27:—

ఎమెరీగారి మధ్య రాష్ట్రప్రభుత్వాలకై సుకువిసరటం మీదట సింధుప్రధాని సర్ గులాం హిడయతుల్లాగారి క్రింది ప్రకటన చెయ్యవలసి వచ్చిందంటున్నారు:—

ప్రత్యక్షంగాకపోయినా అన్యాపదేశంగా రాష్ట్రీయ మంత్రులన, ముఖ్యంగా మధ్యరాష్ట్రమంత్రులను ఎమెరీగారు అహారసమస్యకు బాధ్యులన్నట్లు ఎత్తి పొడిచారు ఉదాహరణకు మా రాష్ట్ర విషయం తీసుకుందాం. గోధుమ కంట్రోలు ఉత్తర్వు తీసెయ్యటానికి మేము అంగీకరించలేదని మమ్ము చెనుక దూయట్టుకున్నారు. ఇప్పుడు మీదే రైటని కేంద్రప్రభుత్వం గ్రహించగలిగారు. ఇప్పుడు మా స్థితి బాగున్నదంటే మా పట్టుదలే కారణం కూడా పూర్తిగ వ్యవసాయంపైన ఆధారపడిన రాష్ట్రం. మీశాసనసభలో హెచ్చు జమీందారు లున్నారు. మీ మంత్రివర్గంలో సైతం కలుగుకు జమీందార్లున్నారు. అయితే ఎటుకు మొదటినుంచి ధరలకంట్రోలు మేము జాగ్రత్తగా అమలుజరుపుతూవచ్చాం.

సైన్సు చెప్పినట్లు బర్మానుంచి రవాణుమతులు ఆగిపోవటం, బర్మానుంచి 3, 4 లక్షల రక్షణార్థులు వచ్చిపడటంవల్ల బెంగాల్ కీదుర్గతి కలిగింది. బెంగాల్లో స్వేచ్ఛా వాణిజ్యాన్ని కేంద్రప్రభుత్వం పోత్సహించక పోయినట్లయితే ఈ దుస్థితి వచ్చియుండేదికాదు. బెంగాల్ మంత్రులపట్ల కోపం రెండుమంటల మధ్య పడిన చీమవలె అయింది. నా ఉద్దేశంలో తప్పు కేంద్రప్రభుత్వానిదే. కేంద్రప్రభుత్వసభ్యులలో ఈ మధ్యన చేసిన మార్పులు గూడా నాకు ఆధారం. భారతప్రభుత్వమైనా దీన్ని కాదన లేదని నాధైర్యం.

పిలహాటు త్రానికలు పత్రికకు ధరావతు

పిలహాటు, సెప్టెంబరు 27:—

ఆసాములో పిలహాటులో పిలహాటు త్రానికలు అనే పేరుగల ఒక వారపత్రిక ఇంగ్లీషులో వెలువడుతూ వుంది. రోము నగరం తగలబడుతూవుంటే నీరో ఫిడేలు వాయిస్తూనేవున్నాడు. అనే శీర్షిక గల ప్రధానవ్యాసమును గత నెల 24 వ తేదీని వెలువడిన సంచికలో ప్రకటించినందున 1000 రూపాయిలు ధరావతు చెల్లించవలెను. ఆసాం ప్రభుత్వంవారు యీ పత్రిక సంపాదకుడైన కాళీప్రసన్న దేవుగారికి నోటీసు పంపారు.

కరాచీ ఇంపీరియలు బ్యాంకిలో దోపిడి

కరాచి, సెప్టెంబరు 27:—

కరాచీ ఇంపీరియలు బ్యాంకిలో యీవారం ఉదయం సాహసమగు దోపిడి జరిగెను. ఒక కంపెనీ ఉద్యోగి బ్యాంకిలో డబ్బు కట్టుటకు కౌంటరు వద్దనుండగా ఎవరో అతనిపై బడి రూ. 2300 నోట్లను అపహరించుకొనిపోయెను.

హరిజనస్త్రీ మానభంగం

వెంకటగిరి కేసులో ముద్దాయిలు నిర్దోషులనితీర్పు

నెల్లూరు, సెప్టెంబరు 27:—

వెంకటగిరి హరిజన స్త్రీ మానభంగం కేసులో ముద్దాయిలైన సబ్ ఇన్ స్పెక్టరు బెంజమిన్, ప్లేమన్ రైటరు మనోహరం నిర్దోషులని నెల్లూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ ఎస్. తులసీదాస్ నాయుడు ఇవాళ తీర్పు నిచ్చారు.

కేసు వివరాలు

15-10-42 తేదీ రాత్రి ముద్దెలనర్సి, తుపాసుల రాగడు అను వారలను పెట్లూరు దొంగతనపు కేసులో అనుమానించి పోలీసు అధికారి లిద్దరు పోలీసు స్టేషనులో నిర్బంధించి, నర్సిని మానభంగం చేశారని, వెంకటగిరి లోకల్ ఫండు ఆసుపత్రిలో నర్సి 24 రోజులు చికిత్సనొందె నని ప్రాశెక్యూషనువారి అభియోగము.

జడ్జి తీర్పు

అసిస్టెంటు సెషన్సు జడ్జి తమ తీర్పులో ఇల్లా చెప్పారు:—

ప్రాశెక్యూషనువారి అభియోగం అసత్యతర్పితమై యున్నది. నర్సిసాక్ష్యమునబట్టి మే ఆసుపత్రిలో చేర్చుకున్న గంటసరకు యెట్టి రక్తస్రావము లేదని తెలియుచున్నది. ముద్దాయిపై డాక్టరుకుగల కార్పణ్యమువల్ల అతడు 36 గంటలు రక్తస్రావమయ్యెనని అసత్యమును చెప్పి యుండవచ్చును. అందువల్ల వీరివారి సాక్ష్యము నమ్మదగినదిగా లేదు. నర్సి వాఙ్మూలములందు ఒక పొంతన సంతనా కనిపించదు. ప్రాశెక్యూషను తరఫు నాల్గవ సాక్షి వాఙ్మూలమే ప్రాశెక్యూషను కథయందలి అసంగతములు చాటుటకు చాలును. ముద్దాయిలు నిర్దోషులని అభిప్రాయపడుచూ వారిని విడుదల చేయ తీర్పు నిచ్చుచున్నాను."

జడ్జిగారి తీర్పు 56 కాగితములున్నది.

ప్రాశెక్యూషను తరఫు పబ్లిక్ ప్రాశెక్యూటరు శ్రీ జ విశ్వనాథరావు, జనాబ్ షెరీఫ్ అహమదాలిగారలు, శ్రీ వై. హనుమంతరావు (గూడూరు ప్లీడరు) ముద్దాయిలతరఫున వాదించారు.

భారత ఇన్సురెన్సు సూపరింటెండెంటు

బందరు బెజవాడలలో స్వాగతం

మచిలీపట్టణం, సెప్టెంబరు 28:—

ఇండియా ప్రభుత్వం యిన్సురెన్సు సూపరింటెండెంటు పి. వి. కృష్ణమూర్తిగారు మదరాసునుంచి నిన్నపొద్దున్న బెజవాడ వచ్చారు. భారత యిన్సురెన్సుపోలీసీ హోల్డరుల సంఘాల ఫెడరేషను ప్రధాన కార్యదర్శిన్ని ఆంధ్రయిన్సురెన్సు పోలీసీ హోల్డరులసంఘం ప్రధాన కార్యదర్శి పి. శ్రీరామమూర్తిగారున్ను బెజవాడ రైలుస్టేషనుకు వెళ్లి కృష్ణమూర్తిగారికి స్వాగతమిచ్చారు.

మచిలీపట్టణంలో విందు

కృష్ణమూర్తిగారు నిన్ననే బెజవాడనుంచి మచిలీపట్టణం వచ్చారు. వీరు బందరులో ఆంధ్ర యిన్సురెన్సు కంపెనీ కార్యాలయమును హిందూస్తాను అయిడియలు యిన్సురెన్సు కంపెనీ కార్యాలయమును చూశారు. నిన్నరాత్రి ఆంధ్ర యిన్సురెన్సు కంపెనీ భవనంలో వీరి గౌరవార్థం విందు జరిగింది. ఈ విందుకు చాలామంది ప్రభుత్వోద్యోగులున్ను యితరులున్ను కూడా వచ్చారు.

ప్రతినిధులతో సంభాషణ

బెజవాడ, సెప్టెంబరు 28:—

ఇండియాప్రభుత్వం యిన్సురెన్సు సూపరింటెండెంటు పి. వి. కృష్ణమూర్తిగారు బందరునుంచి మళ్లీ బెజవాడ వచ్చారు. ఈ వారం బెజవాడలో ఆంధ్రరాష్ట్రీయ యిన్సురెన్సుపోలీసీహోల్డరులసంఘం, భారతయిన్సురెన్సు పోలీసీ హోల్డరుల సంఘాల ఫెడరేషను యీ రెండుసంస్థల ప్రతినిధులున్ను కృష్ణమూర్తిగారితో 1938 భీమాచట్టంలో గల కొన్ని లోపాలనురించి మాట్లాడారు. ఇండియాలో పోలీసీ హోల్డరుల సంఖ్య మిక్కిలి హెచ్చుగా వుంది. వీరి లాభాలకు యింకా అధికంగా రక్షణలను ఏర్పరుచుట కోసం యీ చట్టంలో తగిన సవరణలను చేయవలెను. భీమాకంపెనీలవారు తమ ధనమును యింకా చాలా అధికముగా పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు యింకా చాలా హెచ్చుగా కలగడంకోసం యీ చట్టంలో 27 వ సెక్షనులో కూడా తగిన సవరణలను చెయ్యవలెను. అని ప్రతినిధులు తెలియజేశారు. కృష్ణమూర్తిగారు యీ వారం సాయంకాలం ట్రెయినులో బెజవాడనుంచి ఢిల్లీ వెళతారు.

భారతహిందూమహాసభ సన్నాహసంఘం

లాహోరు, సెప్టెంబరు 27:—

1943 డిశంబరు నెలలో పంజాబులో అమృతసరులో భారత హిందూమహాసభ జరుగుతుంది దీనికి కావలసిన యేర్పాటులను చేయడానికి అమృతసరు హిందూమహాసభ కార్యనిర్వాహక సంఘం వారే సన్నాహసంఘంగా ఏర్పడ్డారు.

ధరలు తగ్గించు!

ధరలను తగ్గించగలిగితిమని తెలియజేయుటకు

మేము మిక్కిలి గర్వపడుచున్నాము.

మా సరకులలో కొన్నిటి ధరలను తగ్గించియున్నాము. ఇతర సరకులలో పెక్కింటికి ధరలు నానాటికి హెచ్చుచున్న. యీ దినములలో మేము మా సరకుల ధరలను తగ్గించి, ప్రజలకు సహాయముగ్గ అత్యావసరమైన సమయంలో మేము తోడ్పడ గలిగినందులకు ప్రత్యేకముగా సంతసించుచున్నాము.

మేము ధరలను తగ్గింప గలుగుటకు కారణభూతమైన మాతోటి పనివారల యొక్కయు సప్లయిదారుల యొక్కయు, తోడ్పాటునకు, సామరస్యమునకు మిక్కిలి కృతజ్ఞులమై యున్నాము.

మా పద్ధతినే యితరులుగూడ అనుసరించెదరని విశ్వసించుచున్నాము.

Bata

హిందూ దేశపు ఖ్యాతిగన్న పాదరక్షలు.

శ్రీ మురళీకృష్ణా పిక్చర్సు, కర్నూలువారి తెనుగు చిత్రం

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విశ్వరూపం

Director
Silpakalanidhi, Kavi
K. V. Panakala Row

కథాసంగ్రహం:—ఋష్యాదులు పీఠం, అను పరమేశ్వరునిగూర్చి తపంబొనర్చుట. శివపాన్పున్నై మహాలక్ష్మి దర్శనమిచ్చుట. ఋష్యాదులు ప్రపంచమునునుగూర్చి దర్శింపగా, మహాలక్ష్మి మత్స్యావతారంబుతో వేదములు దెచ్చియిచ్చి వేదోద్ధారణ మొనర్చుట. వైశ్యులు ఋషిపీఠమందు తపం బాచరింప, శంకరుడు ప్రత్యక్షమై కైలాసంబు గొనిపోయి, కుబేరునిచే నన్నాసంబడిపి, వైశ్యార్యంబు లిప్పించుట. పార్వతిపరాభవము బని, పరపడుదునిచే దమిన యజ్ఞం భగ్నంబుచేయించుట. నరేశయోగంబున శంకరుండు శ్రీశైలంబున తపం బొనర్చుట. శ్రీశైలమహత్త్వం, పంచమకములు, భీమునికొలను పాతాళగంగ మొదలుగాగల శివరదర్శనములున్ను, భర్తృవియోగంబుచే పార్వతి యాగండిపర్వతముపై తపస్సున్ను, రతౌద్రి కైలాసంబున్ను, పార్వతి పరమేశ్వరుల కళ్యాణంబున్ను, అష్టదేశపట్టంబుల నిర్మాణంబున్ను, పెనుగొండయందు వాసవిజననము, విష్ణువర్ధనుతాజు, ఇనుగొండలో కన్యకమ్మగారిని మోహించుట. వైశ్యాగ్నిటింగు, కన్యకాపరమేశ్వరి అగ్నిప్రవేశం, విష్ణువర్ధనాజు శిరస్సు చనులు, మూలని పాతివ్రత్యంబుక కన్యకాపరమేశ్వరి బిడ్డగూడంబాలి పతిభిక్షపెట్టుట. కన్యకాపరమేశ్వరిఉత్సవంబులు కథాలిమయంలో దర్శింపదలచినవారు, విషయములు తెలియగోరువారు ఎల్లరు, నెల్లూరుజిల్లా, పిరదైవసంఘవ్యక్తులు, సారస్వత ధార్మికసచిత్ర తెనుగుసూనపత్రికాధిపతులను సంప్రదించవలెను. అడ్రసు, పిరదైవబోధిని, నెల్లూరు.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

నాన్కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది

మీ టైర్లు, కాష్యాలుయొక్క మొదటి పార బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్కో రబ్బర్ వర్క్సుకి పంపి జాగ్రత్త చేసుకొనండి.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు పోస్టు. తూ॥గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తముగా తయారుకాబడి, గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.

కేటలాగు, సలహా ఉచితము.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ఫలములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వరపీడితులను గర్భిణిస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

గనోక్సిల్

అన్ని చర్మ రోగులకు అన్ని చోట్ల దొరకును.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.